మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 90 | 24 మంగళవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# కన్నులపండువగా సాగుతున్న శ్రీలక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు



## గోవర్ధనగిరిధారిగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహాస్వామి

**యదాద్రి భువనగిరి జిల్లా/ యాదగిరిగుట్ట నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం గోవర్ధనగిరిధారిగా, సాయంత్రం సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు స్వామి వారికి వజ్ర గోవర్ధనగిరి ఎత్తుకున్నట్లు శ్రీనారసింహుడిని గోవర్ధనగిరిధారిగా అలంకరించి ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆస్థాన మండపంలో వేంచింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నిత్యారాధనల అనంతరం స్వామివారిని సింహవాహనంపై ఆలయ తిరువీధుల్లో ఊరేగిస్తూ భక్తులను అనుగ్రహించగా దర్శించుకొని తరించారు. ఈ సందర్భంగా గోవర్ధనగిరి అలంకారం, సింహవాహన సేవ అవతార విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. పూజా వేడుకల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మామూర్తి, ఈవో జె.భవానీ శంకర్, ప్రధానార్చకులు కాదూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, ఉపప్రధానార్చకులు నర్సింహ్మామూర్తి, మాధవాచార్యులు, మణికంఠ శ్రీధర్,



లక్ష్మణాచార్యులు, వేదపండితులు శ్రీనివాసశర్మ, శ్రీవాస్తవ శర్మ, అర్చకులు కిరణాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్‌శర్మ, ఆలయ అధికారులు రఘు, రాజన్‌బాబు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



2లో

# గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

- ప్రాజెక్ట్ ఆలస్యానికి అదే కారణం
- సచివాలయంలో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్,పొన్నం

రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు

# సిద్ధం కండి

రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి

దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం

డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి




2లో

# వికసిత బెంగాల్ బాధ్యత నాది

ఆందోళన కలిగించేలా బెంగాల్లో చొరబాట్లు

బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం

బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి23నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగ నున్నాయని,

మిగతా 2లో

# అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ

జిఎంఆర్,ఫిక్కీ సంస్థలతో ఒప్పందం

ఉపాధి బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్న సీతక్క

**హైదరాబాద్,ఫిబ్రవరి23నేషనలిస్ట్ వాయిస్**

అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి.

మిగతా 2లో



# తమినాడులో సర్ ప్రక్రియ పూర్తి

రాష్ట్రంలో 74 లక్షల మంది ఓటర్ల తొలగింపు

తుది జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం

**చెన్నై,ఫిబ్రవరి23నేషనలిస్ట్ వాయిస్**

తమిళనాడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ పూర్తికావడంతో తుది జాబితాను ఎన్నికల సంఘం సోమవారంనాడు విడుదల చేసింది. సవరించిన జాబితా కింద రాష్ట్రంలోని 74 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి ఈసీ తొలగించింది. మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్ల బాజితాలో చోటుచేసుకున్నారు. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 6.41 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు.

మిగతా 2లో

# సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం కృషి

వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు

సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు

కల్తీపాల మృతుల కుటుంబాలకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియా

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రకటన



2లో

అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు

# భూ కేటాయింపులు



**హైదరాబాద్,ఫిబ్రవరి23నేషనలిస్ట్ వాయిస్**

- ఎల్ అండ్ టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం
- మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు
- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం
- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు
- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే పక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు.

మిగతా 2లో...

మొదటిపేజీ తరువాయి

# గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

- ప్రాజెక్ట్ ఆలస్యానికి అదే కారణం

- సచివాలయంలో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్,పొన్నం

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి23**

అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు..ఆలస్యం అవుతుందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.. సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాడ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమిలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండ్రస్టీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రెమ్జీ యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రెమ్జీ యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదని, భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం-పరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

**వికారాబాద్,ఫిబ్రవరి23 నేషనలిస్ట్ వాయిస్**

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# తమినాడులో సర్ ప్రక్రియ పూర్తి

సోమవారంనాడు చెన్నైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తమిళనాడు చీఫ్ ఎలక్షన్ అధికారి అర్చనా పట్నాయక్ ఈ జాబితాను విడుదల చేశారు. తాజా జాబితాలో 5.67 కోట్ల మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 2.77 కోట్ల మంది పురుషులు, 2.89 కోట్ల మంది మహిళలు 7,617 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ÷-లకెయిమ్‌లు, అబ్జెక్షన్ పీరియడ్‌లో దాఖలు చేసిన దరఖాస్తులను సమీక్షించి మార్పులు చేసినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. 2025 డిసెంబర్ 19 నుంచి 2026 జనవరి 30 వరకూ ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాల్సిందిగా 4.38 లక్షల అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 4.23 లక్షల ఎంట్రీలను వెరిఫికేషన్ అనంతరం తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించామని పేర్కొంది. ÷ూగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ వేసవి సీజన్‌లోనే జరగనున్నాయి. కేరళ, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికలు కూడా ఇదే పీరియడ్‌లో జరగాల్సి ఉన్నాయి.

# కన్నులపండువగా సాగుతున్న శ్రీలక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

## గోవర్ధనగిరిధారిగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి..

**గోవర్ధనగిరిధారి అలంకారం..**

శ్రీకృష్ణ భగవానుడి అనంత కల్యాణ గుణాలు ప్రకాశించి చోటు గోవర్ధనగిరి పర్వతమని అర్చకులు వివరించారు. భగవంతునికి అత్యంత ప్రీతిపాత్రమై సమస్త ప్రాణికోటి ఆకలి దప్పికలను తీర్చిన పర్వతమే గోవర్ధన పర్వతమని, తనను ఆశ్రయించిన భక్తులను గోవర్ధనగిరిధారిగా భక్తులను రక్షిస్తాడని వివరించారు. పశువులు, పక్షులు, గోపటాలకులు సమస్త బృందావనంలోని ప్రాణికోటి భగవంతున్ని ఆశ్రయించడానికి గోవర్ధన పర్వతం ఆధారమై నిలిచిందని వివరించారు.

**సింహవాహనసేవ..**

కార్యదక్షతకు బుద్ధి కుశలతకు, పరాక్రమానికి, ధైర్యానికి, గాంభీర్యానికి, శీఘ్రగమనానికి, శత్రుసంహారానికి సింహం ప్రతీక అని అందుకే భగవానుడు స్వయంగా నరసింహ రూపం దాల్చాడని వివరించారు. మానవ జీవనము అనే సంసార అరణ్యమునకు సంరక్షకుడు నరసింహస్వామి అని, అభయప్రధాన హస్తముతో అమ్మవారు వెన్నంటిరాగ శ్రీస్వామి వారు భక్తులను అనుగ్రహించుట ఎంతో అపూర్వమైనదని భక్తులకు తెలిపారు.

**అలరించిన ధార్మిక, సంగీత మహాసభలు..**

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక, సంగీత మహాసభలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. యాదగిరిగుట్టకు చెందిన శ్రీవైష్ణవ సేవా సమాఖ్య వారిచే విష్ణుసహస్రనామ పారాయణం, హరికథా గానం ఎంతో ఆకట్టుకుంది. అంతేకాకుండా భజన, మంగళవాయిద్యం, వైదిక ప్రార్థన, హరికథ, కూచిపూడి, కర్ణాటక సంగీతం, భక్తి సంగీతం, వయోలిన్, భరతనాట్య ప్రదర్శనలు భక్తులకు ఎంతో అలరించాయి.

**ఉచిత వైద్యశిబిరం..**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కొండపైన ప్రధాన కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు, స్థానికులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకుంటున్నారు.

**శ్రీవారి నిత్యరాబడి..**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి నిత్యరాబడిలో భాగంగా వివిధ శాఖల నుండి రూ.20,56,844 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**ఉత్సవాల్లో నేడు..**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం 9 గంటలకు జగన్మోహిని అలంకార సేవ, రాత్రి 8 గంటలకు అశ్వవాహన సేవ, స్వామి, అమ్మవార్ల ఎదుర్కోళ్ల మహోత్సవం.

# అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది.

మొదటిపేజీ తరువాయి

మొదటిపేజీ తరువాయి

# వికసిత బెంగాల్ బాధ్యత నాది

భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి23నేషనలిస్ట్ వాయిస్**

దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు..భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు

మొదటిపేజీ తరువాయి

# సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం కృషి

సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఆటో కార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశామని తెలిపారు. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. 10 లక్షల బంగారు కుటుంబాలను లక్షమంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని వివరించారు. 'నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాలనిస్తుంది. అట్టడుగున ఉన్న పేదవర్గాలనూ ఆదుకునేలా పీ4 ప్రణాళికలు ఉన్నాయి. పూటగడవని పేదవారిని ఎలా పైకి తీసుకురావాలో అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిరచారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పేదరికం ఉండరాదు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా కూటమికి 94 శాతం విజయం కట్టబెట్టారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కమిషన్ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సమయానికి రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బీసీ జాబితాలోని కొన్ని వర్గాలను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 'ఎస్సీ వర్గీకరణ తెచ్చి.. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కింది. గిరిజనుల కోసం తెచ్చిన జీఓఎంఎస్ నంబర్-3ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంపై ఏం చేయాలో గిరిజన సంఘాల నుంచి అభిప్రాయలు సేకరించి ముందుకెళ్తాం.

# అడవి పశువులను తరలించి రైతుల పంటలను కాపాడాలి

## - మీరు తరలిస్తారా మమ్ములను తరలించుకోమంటారా

## - నేడు ప్రజా వాణి లో వినతి పత్రం

**ఇబ్రహీంపట్నం, 23 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, బండలేమురు గ్రామంలో అడవి పశువులు ఎక్కువై రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయని వాటిని ప్రభుత్వ ఇక్కడ నుండి తరలించాలని కోరుతూ నేడు రంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ గ్రామం పరిసర ప్రాంతంలో పశువుల బెడద ఎక్కువైందని దీని కారణంగా పది సంవత్సరాలుగా రైతులు పంటలను పండించుకునే పరిస్థితి లేకుండా అయిందని అన్నారు. గ్రామంలోని అనేక మంది రైతులు తమ పంట పొలాల్లో పశువుల బెడదతో పంటలు వేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా పంటలు వేసుకోలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాత్రిపూట పశువుల బెడద నుండి పంటలను కాపాడుకోవడానికి రాత్రనకా పగలనకా కాపు కాసిన రక్షణ లేకుండా పోతుంది. 10 సంవత్సరాలుగా 100 పశువుల దాకా ఉన్నాయని వాటి వలన పంటలు వేసుకోలేకపోతున్నాము. తమ పొలాల్లో పంటలు వేయకుండా బీడులుగా మారి ప్రభుత్వము నుంచి వచ్చే రైతు భరోసా పథకం కూడా వర్తించడం లేదని అన్నారు. రైతు భరోసా అందకపోయినా కనీసం పంట పండించుకొని కూటగడుపుకుందామన్న పరిస్థితి లేకుండా పోయింది. అట్టి పశువులను ఇక్కడి నుండి తరలించాలని పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.గత పది సంవత్సరాలుగా పంటలను పశువులతోటి కాపాడుకోలేక పోయాము ఇప్పుడు యాసింగులో కొద్దిపాటి వరి నాట్లను వేసుకోవడం జరిగింది. వేసిన కొద్ది రోజుల్లో నే అట్టి వరిచేల ను వెంటనే పశువులు మేసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం



చేశారు. కావున ఇప్పటికైనా అక్కడి పశువులను ఇక్కడినుండి తరలించి గోషాలకా ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నాము. ఒకవేళ ప్రభుత్వ అధికారులు తరలించని యెడల రైతులు తరలించుకోవడానికి అనుమతి అయినా ఇస్తే వాటిని మేమే తరలిస్తామని అందుకు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బండలేమూర్ మాజీ వార్డ్ మెంబర్ జాపాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులపై దాడి కేసులో నలుగురికి ఆరు నెలల జైలు శిక్ష

**నేషనలిస్ట్ వాయిస్ రుద్రంగి**




2018 సంవత్సరంలో రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన కేసులో నలుగురి నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష తో పాటుగా రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ గౌరవనీయ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి జ్యోతిర్మయి, వేములవాడ గారు తీర్పు వెల్లడించినట్లు రుద్రంగి ఎస్ఐ గారు తెలపడం జరిగింది.మానాల గ్రామానికి చెందిన గుగులోతు మదన్, గుగులోతు గజల్, అజ్మీర బన్సీ, బత్తుల లక్ష్మయ్య అనువారు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అయిన పేర్ల సిద్ధార్థ అను అతనిపై భౌతికంగా దాడి చేసి గాయపరిచినారని ఫిర్యాదు చేయగా 2018 సంవత్సరంలో అప్పటి రుద్రంగి ఎస్ఐ గారు ఎస్. విద్యాసాగర్ రావు గారు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు జరిగింది.ఇట్టి కేసులో కోర్టు కానిస్టేబుల్ సంద శ్రీనివాస్ కోర్టు నందు సాక్షులను ప్రవేశపెట్టి సాక్షాధారాలు నిరూపించగా, ఇట్టి కేసును కోర్టు పిపి గారు శ్రీ. విక్రాంత్ వాదించగా, ఇట్టి కేసులో పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి గారు నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ మోతిరామ్ తెలిపారు.....

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## గ్రామ సర్పంచ్ లక్ష్మాపూర్ సరిత

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23నేషనలిస్ట్ వాయిస్**

అచ్చంపేట పట్టణంలో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పిఎన్ లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ సరిత. పాల్గొని ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ సరిత శుభాకాంక్షలు తెలియజేశారు



# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం అభినందనీయం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ఫిబ్రవరి 23**




తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తామని 250 గజాల స్థలంతో పాటు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టించడం జరిగిందని,అందుకు అను కూలంగా తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించడం అభినం దనీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈమేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నందుకు పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ దుద్దిల్లా శ్రీధర్ బాబు తో పాటు మాట్లాడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి పట్టుదల వల్లనే ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

# రంజాన్ పవిత్ర మాసం ఇస్తారు విందు

**జమ్మికుంట: ఫిబ్రవరి 23, నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ 22వార్డు లో కృషి మసీద్ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మరియు వైస్ చైర్మన్ ఎండి జావిద్ 22 వార్డ్ కౌన్సిలర్ మంద రాద రాజేష్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ మాట్లాడడం రంజాన్ పవిత్ర మాసంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని ఆ అల్లా అందర్నీ బాగుండేలా చూడాలని కోరుకుంటున్నాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిడ్డి రాము,ఫిరోజ్ మరియు నిర్వాహకులు ఏండి సాదక్ మసీద్ మత గురువు మరియు గడ్డం దీక్షిత్, శ్రావణ్ కుమార్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి - డీఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23**

**నేషనలిస్ట్ వాయిస్**




విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుని తమ చుట్టూ జరుగుతున్న విషయాలను పరిశోధనా దృష్టితో పరిశీలించాల్సిన అవసరం ఉందని డీఈఓ, రమేష్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం నాగర్కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన భౌతికరసాయన శాస్త్ర జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ డడ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్‌ను వినోదానికి మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునే సాధనంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా Khan Academy, Google, YouTube వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవచ్చని చెప్పారు.జిల్లా స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థులను డీఈఓ మెమెంటోలు మరియు




నగదు బహుమతులతో సత్కరించారు. జడ్పిహెచ్ఎస్ శిరిసవాడకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దీక్షిత మొదటి స్థానం సాధించగా, అదే పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ రెండవ స్థానం పొందారు. జెడ్పిహెచ్ఎస్ బల్మూరు పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కిరణ్ సాగర్ మూడవ స్థానం సాధించారు. విద్యార్థులకు జ్ఞాపికలను వాసవి క్లబ్, వనిత క్లబ్ నాగర్‌కర్నూల్ అధ్యక్షులు శంభో శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భాస్కర్ రెడ్డి, ఎఫ్‌పిఎస్‌టిడి జిల్లా అధ్యక్షులు ఎం. నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు విద్యార్థి సంఘంతో చెలమనవతు బ్లాక్మెయిల్ దందాలకు పాల్పడుతున్న పవన్ కుమార్ పై విచారణ చేసి అరెస్టు చేయండి!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి ప్రతినిధి**

వనపర్తి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులను టార్గెట్ చేస్తూ బ్లాక్ మెయిల్ డబ్బులు వసూలు చేస్తున్న పవన్ కుమార్ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అని చలామణి అవుతున్న ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పవన్ కుమార్ పాపయ్య పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అని చెబుతూ గత 15 సంవత్సరాల క్రితం డి ఫార్మసీ చేయుటకు వనపర్తికి నల్గొండ జిల్లా నుండి ఇక్కడికి వచ్చి ఇక్కడి నుండి పాలమూరు విశ్వవిద్యాలయంలో బి ఫార్మసీ చేయుటకు వెళ్లి తన ఆర్గనైజేషన్ లో ఎవరు కార్యకర్తలు లేకున్నా విద్యార్థి నాయకుడిగా చెలమని అవుతూ వనపర్తి జిల్లాలోలి - ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలను చిన్న చిన్న తప్పులు చూయించి డబ్బులు డిమాండ్ చేయడం - కోచింగ్ సెంటర్ దగ్గరికి వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని డబ్బులు వసూలు చేయడం - విద్యార్థి సంఘాల మీటింగ్ ఉన్నాయని ప్రైవేట్ స్కూల్స్ కాలేజెస్ హాస్టల్స్ దగ్గరకు వెళ్లి వేల రూపాయలు డిమాండ్ చేయడం గవర్నమెంట్ హాస్టల్స్ కేజీబీవీ దగ్గరకు వెళ్లడం చిన్న చిన్న తప్పులను వీడియో తీయడం వీడియోలో చూపిస్తానని డబ్బులు డిమాండ్ చేయడం - మహిళ ఉద్యోగుల దగ్గర వేల రూపాయల డిమాండ్ చేయడం వేధించడం గవర్నమెంట్ ప్రైవేట్ ఎంప్లాయిస్ సర్వీస్ విషయాలలో దూరడం చిన్న చిన్న పొరపాట్లను పెద్దగా చేయడం మీడియా లో వేయించడం దాని కొరకు డబ్బులు డిమాండ్ చేయడం - గతంలో కేజీబీవీ లో ఉద్యోగాలు పెట్టిస్తానని వేల రూపాయలు చాలామంది దగ్గర వసూలు చేయడం జరిగింది - రియల్ ఎస్టేట్ చేస్తూ తన సంఘం పి డి ఎస్ యు పేరు చెప్పి ఆస్తులు జప్తు చేయడం ఒక విద్యార్థిగా చదువుకోవడం కోసం దూర ప్రాంతం నుండి ఇక్కడికి వచ్చి పై విధముగా వేరే పనులు ఏమి చేయకుండా బ్లాక్ మెయిల్ ద్వారా విపరీతంగా డబ్బులు సంపాదిస్తూ భూములు కొనడం కార్లలో తిరగడం మెడికల్ షాప్స్ నిర్వహించడం ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో భాగస్వామిగా ఉండడం తనకంటూ పి డి ఎస్ యు పదిమంది కార్యకర్తలు లేకున్నా ఇలాంటి పనులు చేస్తూ సమాజంలో చాలామందిని ఇబ్బందికి గురి చేస్తున్నాడు ముఖ్యంగా వామపక్ష విద్యార్థి సంఘాలకు తమ కార్యక్రమాలు చేయుటకే డబ్బులు కష్టంగా ఉంటాయి కానీ ఇతను అలాంటి పి డి ఎస్ యు పేరుతో చలామణి అవుతూ బ్లాక్మెయిల్ ద్వారా డబ్బులు సంపాదించడం ధ్యేయంగా పెట్టుకున్నాడు కొన్ని జిల్లా కార్యాలయాలకు ప్రతి దినం ఒక ఉద్యోగి దగ్గరకు వెళ్లడం వారి సహకారంతో కూడా ఇలాంటి పనులు చేస్తున్నాడు కావున ఇతను చేసే పనుల వలన చాలామంది ఇబ్బందికి గుర్రై తున్నారు ఈ పనులు వనపర్తి జిల్లాల్లో ఇతరులు నేర్చుకోకుండా ఇతని కదలికలపై ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యాలయాలకు అనుమతి లేకుండా వెళ్లకుండా ఉత్తర్వులు ఇస్తూ ఇతని ఆస్తులపై ద్రవ్యప్తు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకొని







వనపర్తి జిల్లా నుండి పంపించగలరని మనవి పి డి ఎస్ యు పవన్ వారితో పాటు 8 మంది తిరుగుతు జిల్లాలో ఉన్న 14 మండలాలను టార్గెట్ చేస్తూ ఉద్యోగులను ప్రవేట్ స్కూల్ యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీరిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు కాలేజీలో ప్రిన్సిపల్ లకు ప్రవేట్ పాఠశాలలకు న్యాయం చేయగలరని కోరుతున్నాను వనపర్తి జిల్లాల్లో ఉన్న అన్ని కులాల ఉద్యోగులను గాని ప్రవేట్ పాఠశాలలను గాని గురుకులాల స్కూళ్లలో గాని మిమ్మల్ని విద్యార్థి సంఘాలు అని ఎవరైనా భయపడితే మాకు సమాచారం ఇవ్వండి మేము జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాను

**మాదిగ విద్యార్థి జేఏసీ వనపర్తి జిల్లా జనంపల్లి కిరణ్ : 7075378443**

# నూతనవధూవరులను ఆశీర్వదించిన రాయపురం సాంబయ్య

**వరంగల్ నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23.**

వరంగల్ నగరంలోనికాశిబుగ్గ కెవిఎస్ ఫంక్షన్ హాల్ లో దేవర యాదగిరి కుమారుడు వివేక్ వివాహ రెస్పెక్షన్కుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాయపురం. సాంబయ్య. డివిజన్ కార్పొరేటర్ ఓని భాస్కర్. ఎస్సైలు పల్లకొండ సదానందం. పల్లెకొండ సారయ్య. యువజన నాయకులు సుల్తాన్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

## మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాస్త్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్కడే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

## 30 ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్

### పోలీసులకు ప్రజలకు మధ్య స్నేహభావంతో సమస్యల పరిష్కారం

**నిజామాబాద్ నేషనలిస్ట్ వాయిస్**

నిజామాబాద్ జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్,ఐ మరియు సి,ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకొని సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని ఉపయోగించుకోవాలని వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పి. సాయి చైతన్య, ఐ,పి,ఎస్ తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.



## ప్రజావాణికి 107 ఫిర్యాదులు

### ప్రజావాణిలో మా సమస్యలు తీరుతాయని అర్జీలతో వచ్చిన ప్రజలు

**నిజామాబాద్ నేషనలిస్ట్ వాయిస్**

నిజామాబాద్ జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఫిర్యాదులను వారి సమస్యలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, జిల్లా పరిషత్ సీఈవో సాయి గౌడ్, ఏ,సీ,పి ప్రకాష్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీవో రాజేంద్ర కుమార్ లకు ప్రజలు అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను తస్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పాటి మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 24 పటాన్ చెరు న్యూస్**

ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు.



## పథకాల్లో డబుల్ ధమాకా

### పిసి నరేందర్ కు ఉన్నతాధికారుల ప్రశంసలు

**నిజామాబాద్ నేషనలిస్టు వాయిస్ (ధర్పల్లి)**

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ నరేందర్ (643) కు రెండు పథకాలు వరించాయి ఆయన విధి నిర్వహణలో పాల్గొంటు క్రీడలలో మంచి నైపుణ్యం ప్రదర్శించడం పట్ల పోలీస్ ఉన్నత అధికారులు ఆయనను అభినందించారు నాలుగోవ పోలీసు గేమ్స్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కానిస్టేబుల్ నరేంధర్ రెస్లింగ్ గ్రీక్ రోమన్ 77 కేజీల విభాగంలో బ్రోంజ్ మెడల్ అలాగే జిమ్నాస్టిక్స్ లో బ్రోంజ్ మేడల్స్ సాధించినట్లు అధికారులు వివరించారు క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన నరేందర్ ను నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఏసీపి ప్రకాష్ తో పాటు ధర్పల్లి సిఐ బిక్షపతి ధర్పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు



## బ్రోంజ్ మోడల్స్ సాధించినందుకు

**నేషనలిస్ట్ వాయిస్**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని తెలంగాణ రాష్ట్ర నాలుగోవ పోలీసు గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ లో ధర్పల్లి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బి.నరేంధర్ పి,సి 643 పాల్గొని, రెస్లింగ్ గ్రీక్ రోమన్ 77 కేజీల విభాగంలో బ్రోంజ్ మెడల్ మరియు జిమ్నాస్టిక్స్ లో రెండు బ్రోంజ్ మేడల్స్ సాదించినందుకు గాను, పి.సాయి చైతన్య సి,పి బి.ప్రకాశ్ ఏ,సీ,పి మరియు ధర్పల్లి సీ,ఐ బి. బిక్షపతి, అభినందించారని తెలిపారు.



## నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల తొలి సమావేశం

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 24 నర్సాపూర్ న్యూస్**

నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల తొలి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నర్సాపూర్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు.





# స్వచ్ఛందంగా ముందు కదిలిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23(నేషనలిస్ట్ వాయిస్ ):**

గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ దేవేందర్ నగర్ లో సోమవారం, శుక్రవారం రోజులలో జరుగుతున్న వారాంతపు సంత వల్ల సాయంత్రం వేళలో దేవేందర్ నగర్ చౌరస్తా నుండి రావినారాయణరెడ్డి నగర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతుంది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సంతకు విచ్చేస్తున్న వ్యాపారులకు జేఏసి నాయకులు నచ్చజెపుతూ రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి సంత జరపవద్దని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందున్నటువంటి అంతర్గత రోడ్లలో సంతను ఏర్పాటుచేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. దీంతో సానుకూలంగా స్పందించిన వ్యాపారులు రోడ్డుపై ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడకుండా సంతను లోపలి దారులలోఏర్పాటు చేశారు. దీంతో జేఏసీ నాయకుల పనితీరుపై వాహనదారులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు పీట్ల మల్లేష్, గౌరవాధ్యక్షులు పటేల్ గారి గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విట్టల్, మీడియా సెల్ కన్వీనర్ సుగ్రీవుడు ముదిరాజ్ , నాయకులు కూచిపూడి భాస్కర్, అంబాదాస్, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఉపాధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పెళ్లిరోజు వేడుకలు

### పెళ్లిరోజు శుభాకాంక్షలు తెల్పిన - చెట్టి హరికాంత్ గుప్తా

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఫిబ్రవరి 23**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ పెళ్లిరోజు వేడుకలు వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ జనరల్ సెక్రటరీ చెంగిచెర్ల వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు చెట్టి హరికాంత్ గుప్తా కుటుంబ సభ్యులు వెంకటేశ్వర కాలనీవాసులతో కలిసి కొత్త లక్ష్మి రవిగౌడ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి గజమాల శాల్వతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్ ముదిరాజ్,పల్సం సోమన్న గౌడ్,ఎస్.వెంకట్ రెడ్డి,పృథ్వీ కుమార్, రజినీకర్ రెడ్డి,విజన్దర్ రెడ్డి, డివిజన్ నాయకులు వివిధ కాలనీల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్ సాయి ట్రాక్టర్ గ్యారేజీని ప్రారంభించిన మేయర్ కోలగని

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ పట్టణంలో వెంకట్ సాయి ట్రాక్టర్ గ్యారేజీని సోమవారం రోజున కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ట్రాక్టర్లకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. రైతుల వ్యవసాయ పనుల్లో ట్రాక్టర్లు కీలక భూమిక పోషిస్తున్నాయని, అలాంటి ట్రాక్టర్ల రిపేర్ల కోసం వెంకట సాయి గ్యారేజ్ ను ప్రారంభించినందుకు అభినందిస్తున్నాన్నారు. గ్యారేజీ యాజమాన్యం రిపేర్లకు వచ్చిన రైతుకు సంబంధించిన ట్రాక్టర్ల విషయంలో నామమాత్రపు రిపేరు చార్జీలు వసూలు చేసి వారికి అండగా నిలవాలని మేయర్ కోలగని శ్రీనివాస్ సూచించారు .



## ఆపదలో ఆదుకున్న ఆలయ ఫౌండేషన్ పరికిపండ్ల నరహరి ఐఏఎస్

**జమ్మికుంట: ఫిబ్రవరి 23, నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది వీరవేన కుమార్ అనే వ్యక్తికి అనారోగ్యం కారణాలవల్ల ఆయనకు రెండు కాళ్ల పక్షవాతానికి గురై ఇంటికి పరిమితంఅయ్యాడు చాలా బాధపడుతూ ఆర్థికంగా నష్టపోయి ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చెరువుతో కుమార్కు ఈరోజు వీల్ చైర్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత అందె కుమార్ జీడి వెంకటస్వామి మారముల్ల అంజి వీరవేన సమ్మయ్య రాజమోహన్ పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలలో పథకాలు సాధించిన

### జిల్లా పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ.డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలలో పథకాలు సాధించిన జిల్లా పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ.డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలలో నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ అధికారులు జోన్-7 జోగులాంబ జోన్ తరఫున లాన్ టెన్నిస్ క్రీడల్లో పాల్గొని కాంస్య పథకాలు సాధించారు. రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో జి.ఎం.సి బాలయోగి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలలో నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన ఆర్ ఐ జగన్,ఆర్ఎస్ఐ శివాజీ, గౌస్ లు.లాన్ టెన్నిస్ నాన్ గెజిటెడ్ పోలీస్ ఆఫీసర్స్ టీం ఈవెంట్ విభాగంలో పాల్గొని మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని సాధించారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన ఆర్ ఐ జగన్, ఆర్ఎస్ఐ శివాజీ, గౌస్ లను జిల్లా ఎస్పీ.డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ అభినందించారు. క్రమశిక్షణతో కూడిన సాధన,దృఢ సంకల్పంతో విజయం సాధించారని భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## అధికారులు సమన్వయంతో పనిచేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలి - బర్రె పూజిత జహంగీర్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ పట్టణంలో 23 వ,వార్డును ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆదర్శ వార్డుగా తీర్చుదిద్దుతాం వార్డు అధికారులతో 23 వ,వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 23 వ,వార్డు ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం మున్సిపల్ పాలకవర్గం దృష్టికి తీసుకేళ్లి 23వ వార్డు అభివృద్ధి విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని 23 వ,వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్,వార్డు అభివృద్ధి దాత మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ తెలిపారు, సోమవారం వార్డు ఆఫీసర్ అనిల్ నాయక్,మహిళా సంఘాలు ఆర్పీలు,వాటర్ సప్లై సిబ్బంది, సానిటేషన్ సిబ్బంది జవాన్, స్ట్రీట్ లైట్ల సిబ్బందిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఎన్ని స్ట్రీట్ లైట్లు ఉన్నాయి, ఐమాక్స్ లైట్లు ఎన్ని ఉన్నాయి,వార్డులో ఉన్న మురికి కాలువల పునర్నిర్మాణము,సిసి రోడ్ పునర్నిర్మాణం,ప్రజలకు వాటర్ సప్లై లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడడంతో పాటు 22 సంఘాల్లో ఐదు రెగ్యులర్ మహిళా సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ రావడం జరిగింది,మిగిలిన 17 సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ రాణి సంఘాలకు వచ్చే విధంగా మీ వంతు ప్రయత్నం చేయాలని అన్నారు,అలాగే వార్డులో ఉన్న సమస్యలు ఇతర పనుల విషయంలో ఆయా విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులు సమన్వయంతో పని చేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. 23వ వార్డు అభివృద్ధి విషయంలో రాజీ లేదని,గుర్తించి అధికారులు ముందుకు సాగాలన్నారు. సమస్యలు లేకుండా వార్డును అభివృద్ధి చేసే విషయంలో అధికారులు ముందుండి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చుదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. అధికారులు వార్డు ఆఫీసర్ అనిల్ నాయక్,ఆర్పీ లు సుదర్శనం మంజుల, బొట్టు రాదా,నీటి సరఫరా సిబ్బంది,సానిటేషన్ ఇంచార్జ్ జవాన్ బర్రె శ్రీధర్,వార్డు పెద్దలు బండారు రవి వర్ధన్, ఐలాపురం బాబు,దర్గాయి దేవేందర్,పోకల నాగరాజు, కడారి అనిల్,గాయపాక వెంకటేష్(సచిన్),బర్రె క్రాంతి, పెంబర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.




## మేడిపల్లి మండలంలోని ప్రభుత్వ భూములను పరిరక్షించండి

### బిజెపి సీనియర్ నాయకుడు పాలకుర్తి శేషగిరి రావు

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఫిబ్రవరి 23**



మేడ్చల్ జిల్లా,మేడిపల్లి: ప్రభుత్వ భూముల పర్యవేక్షణ బాధ్యత రెవెన్యూ అధికారులదని , రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని ముఖ్యంగా జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలోని మేడిపల్లి సర్వే నెం.103 ప్రభుత్వ భూమి కబ్జాదారులపాలవుతున్నాయని, వాటిని కాపాడవలసిన రెవెన్యూ అధికారులు, పేదవాళ్ల పేరిట, కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ భూములను పూర్తిస్థాయిలో పర్యవేక్షించవలసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కబ్జాదారులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ స్థలాల కబ్జాలను ప్రోత్సహిస్తూ చూసి చూడనట్టు వ్యవహరిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు తెలిపారు. పైన పేర్కొన్న సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిలోని కబ్జాలను పూర్తిస్థాయిలో పరిశీలించి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయులు రెండు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి

### మండల విద్యాధికారి నిజాముద్దీన్

**కృష్ణనేషనలిస్ట్ వాయిస్**

కృష్ణా మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సముదాయ సమావేశం మండలంలోని హై స్కూల్ లో స్థానిక ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్ పాల్గొని మాట్లాడారు ఎఫ్ఎల్ఎస్, ఎఫ్ఎల్ఎన్ అంత్య పరీక్షల గురించి చర్చించారు. ఆంగ్లం లో పదాలు నేర్పించే విధానం గురించి , గణితం లో మౌఖిక సమస్యలను సాధించే సులభ పద్ధతులను వివరించారు. విద్యావిధానం లో చాట్ జీపీటీ ఉపయోగం గురించి తెలియజేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ మిగితా రెండు నెలలకు విద్యార్థులకు చక్కగా తెలుగు, ఆంగ్లం, గణితం భోధించడానికి సరైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆర్పీలు నల్లే శివరాజ్, హనుమదాస్, ఖాసీం అలీ,విద్యా పద్ధతులపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గ్రామ పరిష్కారం కొరకే గ్రామసభ

**వెల్గటూర్ ఫిబ్రవరి23 నేషనలిస్ట్ వాయిస్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో గ్రామస్తులు హైవే రోడ్డు నుండి ఎమ్మార్వో ఆఫీస్ కి రోడ్డు వెంబడి గ్రామస్తులు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని అదేవిధంగా, మిషన్ భగీరథ నుండి వచ్చే నీరు మాకు రావడం లేదని అధికారులను ప్రశ్నించారు, ఈ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని వివరించారు, తక్షణ పరిష్కారం కోరారు అలాగే గ్రామ అభివృద్ధికి సంబంధించిన పాలు అంశాలపై కూడా చర్చ జరిగింది. ఎన్ని ప్రభుత్వాలు మారిన మా సమస్యలు పరిష్కరించే నాధుడే లేదని ప్రజలు గ్రామసభలో విన్నపం చేశారు.



## రాంపూర్‌లో భార్య,కూతురు అదృశ్యం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23**

**నేషనలిస్ట్ వాయిస్**



నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మైలగాని లింగస్వామి భార్య శ్వేత, కూతురు యక్షిత ఈ నెల 12న ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఉదయం కూలి పనికి వెళ్లిన లింగస్వామి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా వారు ఇంట్లో కనిపించలేదు. బంధువులు, పరిచయస్తుల వద్ద వెతికినా వారి ఆచూకీ లభించలేదు. ఈ ఘటనపై లింగాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ ఏ. వెంకటేశ్వర గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

మండల పరిధిలోని కున్సి లో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 68 మంది విద్యార్థినివిద్యార్థులకు సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడుల పంపిణీ కార్యక్రమాని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖ కన్వీనర్ బి. భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్ష సమయంలో సమయపాలన పాటించడం, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా పూర్తిగా చదవడం, సమాధానాలను స్పష్టంగా మరియు శ్రద్ధతో రాయడం వంటి కీలక సూచనలు అందించారు.అదేవిధంగా పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మానసిక ఒత్తిడిని తగ్గించుకునే విధానాలు, ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కొనే మార్గాలను వివరించారు.ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోస్టుమాస్టర్ రాములు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయ బృంద నరేందర్, ఖాసీం అలీ, నర్సిములు, సత్యనారాయణ రెడ్డి, స్వాతి, గీత, సౌమ్య, నాగేష్, రాధిక, ఆరీఫ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి పరామర్శించిన ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

గత 20 సంవత్సరాలుగా వనపర్తి మార్కెట్ యార్డులో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పెబ్బేరు మండలం జనంపల్లి గ్రామానికి చెందిన పరశురాం ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు సోమవారం వనపర్తి శాసనసభ్యులు వనపర్తి మార్చ్యురిలో ఉన్న మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నల్లచెరువు కట్ట దగ్గర ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని వనపర్తి జిల్లా ఆస్పత్రికి తీసుకురాగా చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడు పరుశురాంకు భార్య శారద ఇద్దరు కుమారులు ఉన్నట్లు వారు తెలిపారు బాధిత కుటుంబానికి ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందేలా చూస్తారని ఎమ్మెల్యే వారికి ధైర్యం చెప్పారు కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణి కార్యక్రమంలో (50) ఫిర్యాదులు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అర్జీలు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (50) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఊఉ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరిండెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.





# చిన్నారుని చిదిమేసిన కుల వివక్ష!

**- రజకులపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి - రజక సంఘం మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్**

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-23నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక దంపతుల, రెండు నెలల పాపను బూటు కాళ్లతో తన్నిన, పాప మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్, అన్నారు.రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతుంటే ఇండియా దేశంలో తెలంగాణ లో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మె ర గ్రామంలో మా దేవుని గుడిలోకి వస్తావా మా దేవుని దర్శించుకుంటావా చాకలి దాన అంటూ దుర్భాషలాడుతూ అనరాని మాటలు అంటూ ఆరు గంటల చిత్రహింసలు పెట్టి రెండు నెలల పసి గుడ్డును కసాయి కొడుకులు కాలుతో తన్నితే క్షణంలో అక్కడే ప్రాణం విడిచిన పసిబిడ్డ తనువు చాలించిందన్నారు. ఇంకా కుల వివక్షత, కులం ఉందా అంటూ నంగనాచి కథలు చెప్పే రాజకీయ నాయకులారా ఈ ఘటన చూసైనా సిగ్గు శరం తెచ్చుకోవాలన్నారు.ఎందుకంటే ఎస్సీలను గ్రామాల్లో వివక్షత గురి చేస్తే మాకెందుకులే అనుకున్నవారు నేడు బిసి చాకలి కుటుంబానికి వివక్షత వచ్చిందని, దారుణంగా చిత్రహింసలు పెట్టారు.కసాయి అగ్రకుల రెడ్డి దుర్మార్గులకు అక్కడున్నవారు ఎదురు చెప్పలేకపోయారు. న్యాయమా అన్యాయమా అని ప్రశ్నించలేకపోయారు. ముక్కుపచ్చలారని పసిగుడ్డు ఉసురు తీసుకున్నారుని అన్నారు.పోలీస్ స్టేషన్ లో కేసు పెడితే దాడికి పాల్పడ్డ రెడ్డిఅగ్రకుల దూరంకారులను ఇంకా అరెస్టు చేయలేదు, అంటే రాజ్యం ఎవరి పక్షాన ఉంది, ఎవరిది రాజ్యం, ఎవరి కోసం పని చేస్తుందని, ఈ దారుణాలు ఎంత కాలం చేస్తారు. వివక్ష పై దాడులను ఎదిరించి నిలిచేందుకు ఎవరు ముందుకు రావాలి. అగ్రకుల మనువాదుల దాడులకు ఎంతో మంది అమాయకులు ఇంకా ఎంత మంది బలి కావాలి, రాజ్యం శిక్షించకపోతే తప్పు చేసిన వారిని అరెస్టు చేయకపోతే ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేకపోతే బలిసినోడికి చుట్టమైనట్టా,నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ అవమాన మానవీయ ఘటన తెలంగాణ రాజ్యమంత విశ్వవ్యాప్తంగా చేసి దాడికి పాల్పడ్డ దోషులను శిక్షించేదాకా, కేసు పెట్టిన ఎఫ్ఐర్, అరెస్టు చేయకుండా కాలయాపన చేసిన ఏ పోలీస్ ఆఫీసర్ నైనా వదిలిపెట్టకుండా సస్పెండ్ చేసి జైల్లో వేసేదాకా వామపక్షాలు, దళిత బహుజన సంఘాలు, ప్రజా సంఘాలు మానవతావాదులు, నాగర్ కర్నూలు జిల్లా దిక్కులు మరవడైన దాడి చేస్తే ఒంట్లో ఎన్నో ముక్కలు చలి పుట్టేలా ఉప్పనే కదలిరండి అంటూ పిలుపునిస్తున్నాయి.అగ్రకుల





అహంకారాన్ని నడివీధిలో బట్టలిప్పి చెట్టుకు కట్టేసి పచ్చి కారం పోసి తన్ని తరిమితేనే ఇలాంటి ఘటనలు జరగవు, అంటూ ఆవేదనకు గురవుతున్నారు. ఇకనైనా చైతన్య అవుదాం ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలంతా ఏకమవుదాం, పోరాడుదాం అసమానతలు, అంటరానితనం వివక్ష, అస్పృశ్యత లేని సాంప్రదాయాన్ని సంస్కృతిని విశ్వవ్యాప్తం చేద్దాం, దాడికి గురైన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిట్టూరి శ్రీనివాస్,రాజేశం,మైసయ్య, అంజయ్య, శ్రీనివాస్,దీపక్. కృష్ణ, సంతోష్, నీరజ్, రాజు నిఖిల్ గణేష్ మనీ సతీష్, మహిళలు శోభ అనిత శంకరమ్మ లక్ష్మి,భారతమ్మ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వీఆర్ఏల వినతిపత్రం

**వెలగటూర్ ఫిబ్రవరి23నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టి వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని, అలాగే తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని 61 వి ఆర్ ఎ వారసులు ఉద్యోగాల విషయమై క్యాబినెట్ సమావేశములో మాట్లడాలని కోరుతూ వినతి పత్రము ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో కొప్పుల వెంకటేష్, రాచర్ల తిరుపతి, మూగల శేఖర్, పబ్బ దేవేందర్ పాల్గొన్నారు.



# గడ్డంపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రం తనిఖీ గ్రామ సర్పంచ్ వెన్నెల -శేఖర్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 నేషనలిస్ట్ వాయిస్**

పల్లె ప్రగతికి పునాది అంగన్వాడీలేనని,పిల్లల భవితకు ఇవే తొలి పాఠశాలలని, బాధ్యతాయుతమైన పర్యవేక్షణే మన గ్రామ అభివృద్ధికి తొలి మెట్టు అని,గడ్డంపల్లిగ్రామ సర్పంచ్ వెన్నెల –శేఖర్ అన్నారు. సోమవారం గడ్డంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి వెన్నెల –శేఖర్ మాట్లాడుతూ.అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు తమ వద్దు కృషి చేస్తామని అన్నారు. సమష్టి కృషితో కలిసి తనిఖీలు నిరంతరం సాగాలని.మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామన్న హామీతో, పారదర్శక పాలనను పల్లెకు పరిచయం చేస్తూ.సర్పంచ్ పర్యటన అంగన్వాడీకి కొత్త వెలుగునిచ్చింది!, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బయ్యారం కేటీఆర్ సేన మండల ఇంచార్జ్ గా దావా శ్రీకాంత్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 23.**



బయ్యారం మండల కేటీఆర్ సేన మండల ఇంచార్జ్ గా దావా శ్రీకాంత్ ని నియమించినట్లు కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తరుణ్ నాయక్ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా దావా శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మండల ఇంచార్జ్ గా అవకాశం కల్పించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తరుణ్ నాయక్ కీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ కీ కృతజ్ఞతలు తెలియజేశారు. బయ్యారం మండల వ్యాప్తంగా కేటీఆర్ సేనను బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును పూర్తిగా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ రెండు పార్టీలు తెలంగాణకు చేస్తున్న ద్రోహన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు,420 హామీలు నెరవేర్చేదాక ప్రజల్లో ఎప్పటికప్పుడు నిలదీస్తామన్నారు. తెలంగాణ రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేవరకు రైతు భరోసా అందరి రైతులకు అందే వరకు మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి పట్టణం పదవ వార్డు నాగవరం కు చెందిన మంగలి నాగమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో కుడి చేయి విరిగిపోయింది ఈ క్రమంలో వనపర్తి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగమను సోమవారం వనపర్తి శాసనసభ్య పరామర్శించారు నాణ్యవంతమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో పదో వార్డు కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఎస్ఐ ఏ. వెంకటేశ్వర గౌడ్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23నేషనలిస్ట్ వాయిస్**

లింగాల గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏ. వెంకటేశ్వర గౌడ్ పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ పరిమితులను పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు వాహనదారులు పాల్గొన్నారు.



# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకై కష్టపడ్డ క్యాడర్ కు భవిష్యత్ లో మంచి గుర్తింపు.**

**మాజీ మంత్రి,బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ సబితా ఇంద్రారెడ్డి**

**కౌన్సిలర్ స్థానాలకు బీజేపీ, ఇండిపెండెంట్ లుగా పోటీ చేసిన అభ్యర్థులు సబితా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక.**

**నేషనలిస్ట్ వాయిస్ , శంకర్ పల్లి; ఫిబ్రవరి 23.**

మునిసిపల్ ఎన్నికల్లో జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చిందని, పలు మున్సిపాలిటీలలో ప్రజాస్వామ్యాన్నీ ఖునీ చేసిందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డి అన్నారు.ఒక్క కౌన్సిలర్ గెలిచినా అమన్ గల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ అయ్యారని, దేశంలో వ్యతిరేకంగా పనిచేసే బీజేపీ కాంగ్రెస్ లు అనైతిక పొత్తులు పెట్టుకున్నాయాన్నారు. సోమవారం నాడు శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ కాంగ్రెస్ పార్టీల నేతలు పెద్ద ఎత్తున మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు.మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసిన వాసుదేవ్ కన్నా, శ్రీకాంత్ రెడ్డి, ఇండిపెండెంట్ గా పోటీ చేసిన సయ్యద్ ఆఫ్సర్ లు,బుల్కాపూర్ బీజేపీ పార్టీ నాయకులు రాంమోహన్ రెడ్డి, బుల్కాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ తదితరులు పెద్ద ఎత్తున తమ అనుచరులతో సబితా రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువాలు వేసి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించిన అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. శంకర్ పల్లి మునిసిపల్ లో కేవలం వేయి ఓట్ల తేడా మాత్రమే ఉందన్నారు.ఇబ్రహీంపట్నం లో స్పష్టమైన మెజారిటీ ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ గా ఎన్నికైన కూడా అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. పరిగి లో కూడా ఇదే విధంగా చేశారన్నారు. రంగారెడ్డి జిల్లాలో అధికార పార్టీకి చెందిన 54 మంది కౌన్సిలర్ లు గెలిస్తే 47 మంది బీ ఆర్ ఎస్ తరుపున గెలిచారని, మరో 15 చోట్ల స్వల్ప తేడాతో బీ ఆర్ ఎస్ అభ్యర్థులు ఓటమి చెందారని అన్నారు. పార్టీ శ్రేణుల పోరాట పటిమ కు సబితా రెడ్డి అభినందనలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచ్ లను సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండి చర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వి సత్యనారాయణ, డి గోవర్ధన్ రెడ్డి, ఎం చిన్న నర్సింలు,మాజీ జడ్పీటీసీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ లు రాజు నాయక్, మాణిక్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సర్పంచ్ లు రాఘవేందర్ రెడ్డి, నివేదిత ఇంద్ర సేన రెడ్డి,పాపారావు, అర్చన ప్రభూ గౌడ్,మల్లికార్జున్,మాజీ సర్పంచ్ బి శ్రీధర్, సత్యనారాయణ, సుధాకర్, శంకర్ నాయక్, శ్రీకాంత్, హన్మంత్ రెడ్డి,నర్సింహా రెడ్డి, కౌన్సిలర్ లు ఉషాకిరణ్ విజయ్, బానూరి కృష్ణ, నాయకులు ముంతాజ్,శ్రీనివాస్ గౌడ్, వి. మహేష్,వేణుగోపాల్ రెడ్డి, శేఖర్, రాజ్ కుమార్, శ్రీనాథ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.





# క్విజ్ పోటీలతోనే ప్రతిభ వెలుగులోకి వస్తుంది

**- సెక్టోరియల్ ఆఫీసర్ విజయలక్ష్మి**

**దండేపల్లి పిబ్రవరి-23నేషనలిస్ట్ వాయిస్**

దండేపల్లి మండలం ద్వారక కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ లెవెల్ క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది ఈ క్విజ్ పోటీలలో పదకుండు పాఠశాలలు పాల్గొన్నారు ఈ పాఠశాలలో మొదటి స్థానంలో ప్రాథమిక పాఠశాల ద్వారక రెండవ స్థానంలో మాదాపూర్ మూడవ స్థానంలో శ్రీరాములపల్లి కన్సోలేషన్ దొరగారిపల్లి పాఠశాలలకు బహుమతులను జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ విజయలక్ష్మి, అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల పట్ల అవగాహన కల్పించడానికి విద్యార్థుల్లో జ్ఞానదృష్టి పెంపొందించడానికి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. భవిష్యత్‌లో ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని, సమాజంలో అన్ని అంశాలపై విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకోవాలన్నారు ఈకార్యక్రమం జిల్లా పరిశీలన బృందం సభ్యులు చక్రవర్తి ఎంఈఓ రాజు సార్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ చిన్ననరసయ్య బహుమతులు ప్రధానం చేయడం జరిగింది క్విజ్ మాస్టర్ గా సీఆర్పి సురేందర్ నిర్వహించారు వీరితో పాటు వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు పిల్లలు పాల్గొన్నారు




# పూర్వ విద్యార్థుల ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి మండల పరిధిలోని లక్నవరం పాఠశాలలో 2018 –, 2019,సంవత్సరం పదవ తరగతి,విద్యార్థులు. విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది ఇందులో భాగంగా ఆ రోజుల్లో ఉపాధ్యాయులు పాఠంశాలను బోధిస్తున్న తీరును, విద్యాబుద్ధులు నేర్పి, మమ్ముల ఉన్నంత స్థాయికి చేర్చి, పాటలల్లో ఆటలల్లో సంస్కృతి కార్యక్రమాలలో మమ్ముల ఉన్నంత స్థాయికి చేర్చి మమ్ముల చక్కగా తీసి ఇద్దరం జరిగిందని విద్యార్థులు పాత జ్ఞాపకాలను ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను అన్ని గుర్తు చేసుకోవడం జరిగింది.. ఇలాంటి మా గురువులు మా గ్రామానికి మా పాఠశాలకు రావడం ఎంతో గర్వకారణం గా భావిస్తున్నామని మా గ్రామానికి రావడంలో మేము ఎంతో అదృష్టంగా సంతోషిస్తున్నామని ఉపాధ్యాయుపై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మా గ్రామంలో వెనుకబడ్డ పాఠశాలను అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కంకణబద్ధులై మా పాఠశాలను అన్ని రకాలుగా రంగుల హరివిల్లుల తీర్చిదిద్దడం జరిగింది. ఆ రోజుల్లో మా పాఠశాలను మండలంలోని మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దడం జరిగింది మీ సేవలు మా గ్రామ ప్రజలు మేము విద్యార్థులుగా ఏనాటికి మర్చిపోలేమని ,ళి23/02, 5:12/జూఎరి మీఖ్శ్రీశ్రీవంష్ట్ర ఞుఎఋుతీఋఎ: మీ రుణం ఏనాటికి తీర్చుకోలేమని ఎప్పటికీ మిమ్మల్ని మర్చిపోలేము అని, నా ఉపాధ్యాయులు అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిన్ను నూరేళ్లు భగవంతుడు వారికి జీవితం కల్పించాలని విద్యార్థులు ఉపాధ్యాయులను ప్రార్థించారు.. అదేవిధంగా ఉపాధ్యాయులు అందరూ మాట్లాడుతూ విద్యార్థులందరూ, విద్య వల్ల ఎదగాలి ,వినయంతో మెలగాలి, అనే అంశంతో ముందుకు పోవాలని, చదువుకున్న, వ్యక్తి దేశానికి శక్తి, అనే భావంతో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని, మీ గ్రామంలో బడికి రాని పిల్లల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, సమాజంలో చదువు, సంస్కారంతో గౌరవం ఉంటుందని చదివే మార్గం అని మీరు మీరందరూ మిమ్ముల కన్న తల్లిదండ్రులకు, మీకు చదువు చెప్పిన గురువులకు, మీ గ్రామానికి, మన పాఠశాలకు మంచి పేరు తెస్తారని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు గారు శ్రీ విశ్వేశ్వర్ రెడ్డిసార్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ భాస్కర్ రెడ్డి గారు, మరియు మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీ గజేంద్ర శ్రీనివాస్ సార్ గారు, మరియు భోగరాజు చంద్రశేఖర్ సార్, చీర్ల భాస్కర్ సార్, మరియు మహేష్ కుమార్ సార్, శ్రీమతి దివ్య మేడం గారు, తమటం శ్రీహరి గౌడ్ సారు, తలారి మల్లయ్య సారు, లక్ష్మి టీచర్, అరుణ టీచర్, పాఠశాల మాజీ వంట మాతలు, మరియు విద్యార్థులు వి, భీముడు, శివ శంకర్, శివ, శ్రీను, చందు, సాంబశివ, భాస్కర్, శ్రీకాంత్, గణేష్, అనిల్, అమ్మాయిలు, అంజలి, పుష్ప, అఖిల, అనూష, సరిత, అశ్విని, ఫరీదా బేగం, అందరూ,కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం,జరిగింది.





# ఆలయ అభివృద్ధి పనులకు పొనుగోటి సహకారం

**వెల్గటూర్ ఫిబ్రవరి23 నేషనలిస్ట్ వాయిస్**

అడగకుండా అమ్మ అయినా అన్నం పెట్టదు అనే సామెత పాతకాలం ముచ్చట... కానీ వెల్గటూర్ మండలం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు మాత్రం అందుకు భిన్నంగా ఉంటారు... తిరుపతికి వెళ్లి కలియుగ దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి ఎలా అయితే భక్తుల కోరికలను తీరుస్తాడో.. అలాగే వెల్గటూర్ ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శ్రీనివాసుడు కూడా అలాగే అడిగిన వెంటనే ఆలయకు లక్షల్లో విరాళాలు అందజేస్తారు. దీనికి నిదర్శనం వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట గుట్టపై గెలిచిన శ్రీనాగపెల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఆలయంలో గిరి ప్రదక్షిణ కోసం గుట్టచుట్టు సుమారు ఐదు కిలోమీటర్ల రోడ్డు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్ మరియు మాజీ ఎంపీపీ మాచర్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు శ్రీనివాసరావు ను కలిసి విషయాన్ని తెలుపగా వెంటనే స్పందించిన పొనుగోటీ శ్రీనివాసరావు ఆదివారం గిరి ప్రదక్షణ రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రొక్లైన్ పంపించి మరోసారి తనకు ఆలయం పై ఉన్న మానవ సహృదయాన్ని చాటుకున్నారు ఆలయ ప్రాంగణంలో గిరి ప్రదక్షిణ రోడ్డు పనుల కోసం అడగగానే రిప్లై ను ప్రొక్లైన్ ను పంపించిన శ్రీనివాసరావుకు ఆలయ చైర్మన్ నైనాలజి గ్రామ సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్, కోటిలింగాల ఆలయ చైర్మన్ పుదరి రమేష్, మాజీ ఎంపీపీ మాచర్ల రాజేందర్, తరాల శివకుమార్ ఆలయ అర్చకులు జగనాథం వినయ్ తో పాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సిపిఎస్ ఉద్యోగుల డిఏ ఏరియర్స్ ఒకేసారి విడుదల చేయాలని నిరసన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 23.**

బయ్యారం మండలంలోని గంధంపల్లి ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో సిపిఎస్ ఉద్యోగుల డిఏ ఏరియర్స్ ఒకేసారి విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ఈయూ బయ్యారం మండల అధ్యక్షులు భానోత్ రవీందర్,ప్రధాన కార్యదర్శి గలిగ దస్తగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రావలసిన 121 డిఏ ఏరియర్స్ ను ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.దాదాపు 30 నెలలు కావస్తున్న పిఆర్సిపై ఎటువంటి స్పష్టత లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయకపోతే దశల వారీగా ధర్నాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సునీల్, వీరన్న నాయక్,బద్రి,గుగులోతు రవీందర్,మోహన్, సరస్వతి, చిరంజీవి, బాలాజీ,రాజా,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# బయ్యారం మండలంలో నేలకోరిగిన మొక్కజొన్న పంటల పరిశీలన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 23.**

బయ్యారం మండలంలోని బీరోని మడవ,రెడ్యాతండా,జగత్రావుపేట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కే.రాజు క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఆదివారం వీచిన భారీ గాలులతో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం జరిగి పంటలు నేలకూలి పంట దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 180 ఎకరాల మేర మొక్కజొన్న పంట నష్టం జరిగినట్లు గుర్తించారు.ఈ మేరకు పంట నష్టం వివరాలను సేకరించి కమిషనర్ కార్యాలయానికి నివేదిక పంపిస్తామన్నారు.ఈ సందర్భంగా రైతులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని,వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారి ఫయాజ్,జగత్రావ్ పేట సర్పంచ్ మోహన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రుల పోషణ వారసుల బాధ్యత జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్

**- సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి.**

**- సోమవారం ప్రజావాణిలో 16 ఫిర్యాదుల స్వీకరణ**

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ పిల్లలపై వారసుల బాధ్యతని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదడ్రులను విస్మరించునట్లు పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., హెచ్చరించారు. ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 16 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ సునిత రెడ్డి ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. వృద్ధుల గౌరవం కాపాడటం ప్రతి కుటుంబపు బాధ్యత తల్లిదండ్రులు పిల్లల కోసం కష్టపడిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ, దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదుల్లో 02 - భార్యభర్తల పిర్యాదులు 07 - భూతగాదాల ఫిర్యాదులు07 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.



# సేవా పథంలో 20వ వార్డ్ కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు

### విద్యార్థులకు అండగా, దివ్యాంగులకు తోడుగా..

### వార్డు అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత..

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23**

నేడు 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉంద్రు వరలక్ష్మి, ఉంద్రు శ్యాంబాబు ఆధ్వర్యంలో మానవత్వంతో కూడిన ఒక గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ " డాక్టర్ కాపా చంద్రకళ", "డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా సాగింది.విద్యార్థులకు ప్రోత్సాహం:వైరా మున్సిపాలిటీ శాంతినగర్ ఎస్టి కాలనీ తండాలోని ఎం పిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే మార్గమని ఈ సందర్భంగా గుర్తుచేశారు.దివ్యాంగులకు ఊతం: నడవలేని స్థితిలో ఉన్న కేలోత్ చంద్రు అనే దివ్యాంగుడికి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వీల్ చైర్‌ను అందజేశారు.అభివృద్ధిపై హామీ: ఈ సందర్భంగా" డాక్టర్ కాపా మురళీకృష్ణ " మాట్లాడుతూ.. రాబోయే ఐదు సంవత్సరాల కాల పరిధిలో 20వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మరియు వార్డు అభివృద్ధి కొరకు పూర్తి స్థాయిలో సహకరిస్తానని ప్రకటించారు.ముఖ్య అతిథులు పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వంకాడోత్ బిక్య, గుగులోత్ లక్ష్మి బాయి, ఎస్ కె. రహీం (పండు), తేజావత్ నాగేశ్వరరావు, గడసందుల దర్గయ్య, కొర్ర వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ బాబు, తేజావత్ బాలమ్మ, వంకాడోత్ మని, భూక్యా లక్ష్మి తదితరులు ఈసేవలోభాగస్వాములయ్యారుపేదల సేవయే పరమావధిగా.. వార్డు అభివృద్ధే లక్ష్యంగా మా ప్రయాణం సాగుతుంది.





## మాజీ వైస్ ఎంపీపీ గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన

### రాష్ట్ర ఏఐసిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్ నూతన గృహ ప్రవేశానికి తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై సొంతింటి కల అనేది ప్రతి ఒక్కరి లక్ష్యం అని లక్ష్యం నెరవేర్చుకున్నందుకు సురేష్ గౌడ్ గారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా ఏఐసిసి అధ్యక్షులు నాగార్జున, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పెద్ద కోటయ్య, పాండురావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## పుష్పలంకరణ మహోత్సవానికి హాజరైన చిన్నంబావి మండల టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

కొప్పునూరు గ్రామంలోని తగరం మంజుల కృష్ణయ్య ఆహ్వానం మేరకు వారి పుత్రిక భాను శ్రీ సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి మండల నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి, చిన్నంబావి మండల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, భారతీయ జనతా పార్టీ మండల నాయకులు తగరం ఉగ్ర నరసింహ, టిఆర్ఎస్ నాయకులు తగరం కురుమయ్య, తగరం వకీల్ బాల కిష్టయ్య, తగరం నాగరాజు, తగరం హిట్లర్ నరసింహ, తగరం మద్దిలేటి వడ్డెమాన్ నిరంజన్, కత్తి రాజు, వడ్డేమాన్ కమిషనర్ నరసింహ, సంధ్యపోగు కుర్మయ్య, బండారి మద్దిలేటి, తగరం గోపాల్, మరియు టీచర్ దేవరపోగు వెంకటరమణ, పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



## రజక కులస్తులపై జరిగిన దాడినీ ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**జమ్మికుంట: ఫిబ్రవరి 23,నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులకు అందరూ కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ బిడ్డ (రజక ) కులస్తులపై జరిగిన దాడినీ నిరసిస్తూ... బీసీ కులస్తులను చాలా చిన్న చూపు చూస్తూ ఇలాంటి దాడులను చేస్తున్న అగ్రకులాలపై ఉక్కు పాదం మోపి వారి దుశ్చర్యలను ఖండిస్తూ ఇలాంటి అమానుష ఘటనలు మళ్లీ ఎప్పుడు జరగకుండా మన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వారందరి మద్దతు కోరుతూ ఈరోజు సాయంత్రం గాంధీ చౌరస్తా వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇది కేవలం ఒక గొడవ కాదు మన సమాజంలో ఇంకా మిగిలి ఉన్న కుల అహంకారము ఎంతో క్రూరముగా మారుతుందో చూపించే ఘటన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడు కి సమాన హక్కులు ఇచ్చింది ఆలయంలో ప్రవేశం చేయడము గౌరవంతో జీవించడం భయం కాకుండా ఉండడం ఇది ప్రాథమిక హక్కులు హక్కులను కులం పేరుతో నిరాకరిచడం రాజ్యాంగాన్ని అవమానించడమే ఈ కార్యక్రమంలో నిరసన ర్యాలీలో బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ , టంగుటూరి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కార్యదర్శి మాదాసు మొగిలి, ఆకుల రాజేందర్ వరంగటీ సదానందం,కిరణ్ కుమార్, దర్మల శంకర్ ,బీసీ ఎస్సీ ఎస్టీ జేసియా పిసిఎస్సి ఎస్టి హుజురాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ చందు ,మరియు సందీప్,వాసాల రామస్వామి,రామంచ భరత్ విజగిరి రాజు,సజ్జు ,బుడిగే శ్రీకాంత్ ,ఆవుల తిరుపతి, మారేపల్లి బిక్షపతి, మల్లికార్జున్, దాసరి రామ్మూర్తి, ,మారేపల్లి బిక్షపతి, బూరుగుపల్లి నాగరాజు, ధర్మల రామ్మూర్తి, ఆగిత అశోక, వరంగంటి శ్రీనివాస్, ఒజ్జ శ్రీనివాస్, బూరుగుపల్లి రాము, సంపత్, శ్రీనివాస్, ఈ ర్యాలీలో తదితర కులాలు పాల్గొన్నారు,





## ముస్లింల పట్ల ప్రేమ కెసిఆర్ , కౌశిక్ రెడ్డి కి ఉంటే సిరిసిల్లలో ఎందుకు ఇవ్వలే!?..

### - గత ఐదేళ్ల పాలనలో ఎందుకు ఇవ్వలేదు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా!?

### - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్.

**హుజురాబాద్:23 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**



మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలో BRS పార్టీ గెలిచి SC (+)చెర్మన్ కాగా వైస్ చైర్మన్ ముస్లిం సోదరుడికి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పుకుంటున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్గా గాని వైస్ చైర్మన్గా గాని మైనార్టీ వర్గానికి ఎందుకు ఇవ్వలేదని అంటే మీ నాయకుడు అయినా K T R కు మైనర్టీ లా మీద ప్రేమ లేదు అని నువ్వు బహిరంగంగా ఒప్పుకున్నాటే నా అని ..కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్ నిలదీశారు. ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలిచిన హుజు రాబాద్ పట్టణ మున్సిపాలిటీలో సీనియర్ మైనార్టీ సోదరులు ఉన్నప్పటికీ ఒక్కరికి కూడా వైస్ చైర్మన్ పదవి ఇవ్వలేదు అని అనే హక్కు ఎమ్మెల్యేకు గాని టిఆర్ఎస్ నాయకులకు గాని లేదన్నారు. ఎందుకంటే గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో కనీసం కో ఆప్షన్ మెంబర్ని కూడా నియమించే సోయిలేని ఎమ్మెల్యే ఇప్పుడు మైనార్టీలపై కాపట ప్రేమ నటించడం ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం మైనార్టీలను రాజకీయాలకు వాడుకుంటుందనే దానిలో వాస్తవం లేదన్నారు. మైనార్టీ సోదరులను తగిన విధంగా గుర్తించి అన్ని విధాలుగా ప్రాధాన్యత కల్పిస్తున్నదే కాంగ్రెస్ పార్టీ అన్నది ప్రజలు గమనించాలన్నారు. రాజకీయాల కోసం కులమతాలను వాడుకుని గట్టెక్కేదాకా ఒక మాట ఆ తర్వాత మరో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డిని ప్రజలు గమనిస్తున్నారని, ఆయన ఆరోపణలకు ప్రజలే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని ఇమ్రాన్ పేర్కొన్నారు.

## సంత్ గాడ్గే బాబా జయంతిని ఘనంగా నిర్వహించుకున్న బీసీ సంఘాలు

### అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా" సతీష్ యాదవ్

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా. డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ, సంత్ గాడ్గే బాబా జయంతి నిర్వహించిన సంగెం సూర్యరావు కి అభినందనలు తెలుపుతూ... బీసీ సంఘంలోని రజక కులంలో పుట్టిన సంతు గాడ్గే బాబా సమాజానికి ఎంతో సామాజిక సేవ చేశారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని, ఆ మహనీయుని జయంతి రోజు ముందే... నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెరలో అదే కులానికి చెందిన పసి బిడ్డను దురంకారులు చంపేసిన ఘటన కూడా జరిగిందని దాని సపూర్ణంగా ఖండించాలని, కొందరు అగ్రవర్ణాలు దన బలంతో, అధికార బలంతో విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారనీ వారి అహంకారాన్ని అరికట్టవలసిన అవసరం సమాజానికి ఉందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి సంబంధించిన అందరూ ఏకమయ్యే రోజు త్వరలో వస్తుందని, దానికి పూర్తి బాధ్యత వారే వహించాలని డా" సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిజిపి డాక్టర్ పూర్ణచంద్రరావు, బీసీ సమాజ్ అధ్యక్షులు సంగేమ్ సూర్యారావు, తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గుండెచప్పుడు కనకయ్య, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా" సతీష్ యాదవ్, మాదిగ మహాశక్తి నాయకులు ముంజగల విజయకుమార్, ఎస్సీ ఉప కులాల అధ్యక్షులు బైరి వెంకటేష్, బీసీ సమాజ్ జర్నలిస్టుల రాష్ట్ర నాయకులు చంద్రకాంత్, బీసీ నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, గౌనికాడి రమేష్ తదితరులు పాల్గొని సంత్ గాడికే బాబా మహనీయునికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.



## ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ

### డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్,. ఐపీఎస్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 నేషనలిస్ట్ వాయిస్**

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ:డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్,. ఐపీఎస్, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 05 అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించూ కోవాలి.వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, ప్రజల రక్షణ, భద్రతయే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.



## రేన్ స్టార్ డాన్స్ అకాడమీ రాష్ట్ర స్థాయి నృత్య పోటీలో విద్యార్థి జయకేతనం

**జమ్మికుంట: ఫిబ్రవరి 23,నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని రెయిన్ స్టార్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ చాటుతూ.. విశేష విజయాలు సాధించారు. జూనియర్ డ్యూయెట్ విభాగంలో ప్రకృతి, రసజ్ఞ ప్రథమ స్థానం పొందగా, జూనియర్ ఫోక్ సోలో విభాగంలో ప్రకృతి ప్రథమ స్థానం సాధించింది. జూనియర్ వెస్ట్రన్ సోలో విభాగంలో రసజ్ఞ తృతీయ బహుమతి అందుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ,మేజిస్ట్రేట్ పమెలా సత్పతి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహేశ్వర్ , అలాగే ప్రత్యేక అతిథిగా జబర్దస్త్ టీమ్‌కు చెందిన జీవన్ హాజరై విద్యార్థులను అభినందించారు.న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సర్వేష్ , ఉమా మహేశ్వర్ , నక్క అశోక్ మాట్లాడుతూ.."జమ్మికుంట పేరు ప్రతిష్టలను నిలబెట్టారు. మీరు ఎక్కడికి వెళ్లినా విజయాలు మీ సొంతం అవుతాయి" అని ప్రశంసించారు.ప్రసంగి డాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్ డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. జమ్మికుంటలో స్థాపించిన ఈ సంస్థ ద్వారా అనేక మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులను చేర్పించి, ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ ప్రసంగి, మాస్టర్ రాజు(రాజేష్)ని ఘనంగా సన్మానించారు. ఏప్రిల్ 1 నుంచి సమ్మర్ క్యాంప్ ఉంటుందని, జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను చదువు తో పాటు వారికి ఇష్టమైన నృత్యం, డ్యాన్స్ ఇత రా లలో ప్రోత్సహించాలని ప్రసంగి డ్యాన్స్ స్టూడియో ప్రొప్రైటర్ శ్రీలత తెలిపారు.





# రెండు నెలల రజక పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

గ్రామ సర్పంచును వెంటనే అరెస్టు చేయాలి

నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులు సస్పెండ్ చేయాలి

వడ్డెబోయిన వెంకటేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రైతుబజార్ ఎదురుగా సంఘం ఆధ్వర్యంలో,నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసి, పసిపాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ,నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలోపలకి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు.కుటుంబ సభ్యులు మాపై దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాలపై పడి దండం పెట్టారు. కీర్తి తన రెండు నెలల బిడ్డను పెత్తందారు శ్రీనివాసరెడ్డి కాళ్లపై వేసి కొట్టొద్దని ప్రాధేయపడ్డ కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందారులు,బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారు.దీనితో ఆబిడ్డ కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్లిపోయింది.ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని అన్నారు. ఇంత జరుగుతున్న పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని అగ్రకులాల పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలకడం సరైనది కాదని అన్నారు.దోషులను కఠినంగా శిక్షించకుండా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదని,పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు మా పోరాటం కొనసాగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రజకులపై దాడులను ఇలాంటి అరాచకాలను ఆపేందుకు రజకులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని,ఈ సందర్భం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు నెమలి కరుణాకర్,ఐతరాజ కిష్టయ్య,సంఘం మండల నాయకులు






ముదిగొండ నరేష్,మరిపెల్లి కిష్టయ్య, వడ్డెబోయిన స్వప్న,ఎల్లంల అనుష,కంబాలపల్లి యాదయ్య,మరిపెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క పిర్యాదు వెంటనేచర్య రఘునాథపాలెం తాగునీటి ట్యాంకు మెట్లు మరమ్మతు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 23**

రఘునాథపాలెం గ్రామంలో 35% ప్రజలకు తాగునీరు అందించే రక్షిత మంచినీటి ఉపరితల బాండాగారం మెట్లు శిదిలమైపోయాయ్ ఈ యెక్క సమస్య ను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి తీసుకువెళ్లినారు.వారు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సోమవారం కొత్త గా తయారైన నిచ్చెనలు తీసుకొని వచ్చి ఉపరితల జల బాండాగారానికి మరమ్మతులు చేసి బిగించినారు. మా గ్రామస్థులు విజ్ఞప్తి మేరకు వెంటనే సమస్యను పరిష్కరించి మాకు అన్ని విధాలుగా మా గ్రామ అభివృద్ధి కి సహకారం అందిస్తున్న మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు కి మా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు అబినందనల తో మీకు మీము అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలిపారు



# రాష్ట్రంలో వెంటనే బి సి రక్షణ చట్టం తేవాలి

కుమ్మెర ఘటన లో అబం శుభం తెలియని

చిన్నారి చనిపోవడం బాధాకరం.

జాతీయ మానవ హక్కుల కమీషన్ సుమోటో గా కేసు నమోదు

చేసి నిందితులను కఠినంగా శిక్షంచాలి. పూర్ణ చంద్ర రావు.

ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి.

**శంషాబాద్. ఫిబ్రవరి 23.నేషనలిస్ట్ వాయిస్**

అగ్ర వర్ణాల ఆధిపత్యం లో అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం బాధాకరమని, కుమ్మెర లాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కులపరమైన దాడులను నివారించేందుకు బి సి రక్షణ చట్టం తేవాలని అల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ నేషనల్ కో- ఆర్డినేటర్, రిటైర్డ్ డిజిపి డా. పూర్ణ చంద్రరావు డిమాండ్ చేశారు. కుమ్మెర ఘటన లో భాదితులకు న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షంచాలని కోరారు. సోమవారం నగరంలోని డౌన్ టౌన్ మాల్ మీడియా సెంటర్ హాల్ లో బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్య రావు ఆధ్వర్యంలో జరిగిన సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలో రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్ర రావు ముఖ్య అతిథి గా పాల్గొని సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ నాయకులు అంటే గాంధీ, నెహ్రూ, పటేల్ అనే ధోరణిలో మన చరిత్ర రాయబడిందని, బీసీ ఎస్సి, ఎష్టి, ముస్లింలకు ఆరాధ్య దైవం అయినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్, సంత్ గాడ్గే బాబా, బాపు జ్యోతి రావు పూలె, సావిత్రి బాయి, సాహు మహారాజ్ లాంటి వాళ్ళు నిజమైన జాతీయ నాయకులు అని తెలిపారు. నిమ్న కులం అయినా చాకలి కులం లో పుట్టిన సంత్ గాడ్గే బాబా బీసీ, ఎస్సి, ఎష్టి, ముస్లిం లకు మార్గదర్శకం అని అన్నారు. భారత రత్న బిరుదులకు గాడ్గే బాబాను మించిన సంఘ సమస్కార్త మరొకరు లేరని తెలిపారు. నేడు మహా నీయులను మర్చిపోయే విధంగా వయోజన విద్య పేరుతొ నేటి తరానికి అక్షరాలు నేర్పిస్తున్నారు. మనకు మన భావి తరాలకు నిజమైన స్టార్స్ సంత్ గాడ్గే బాబా, బాబా సాహెబ్ అంబేద్కర్, భాపు జ్యోతి రావు పూలె, సావిత్రి భాయ్, సాహు మహారాజ్ లని ఈ విషయాన్నీ బహుజన మేధావులు విరివిగా ప్రచారం చేయాలనీ కోరారు. ఆ మహనీయుల వలన నేడు రిజర్వేషన్లు దక్కించుకొని, సమాజంలో మనకు రావాల్సిన



హక్కులను పొందుతున్నామని అన్నారు. బీసీ, ఎస్సి, ఎష్టి, ముస్లిం లలో చులకన భావన ఉండకూడదని, ఎవరో ఒకరు ముందడుగు వేసి నప్పుడే బహుజనులకు న్యాయం జరుగుతుందని, కులమే మూలమని అన్నారు. సమాజంలో అన్ని కులాలు సమానమని, కులాన్ని దాచుకోవడం మనల్ని మనమే మోసం చేసుకువాడమే అని అన్నారు. నేటికీ చాలా మండి బహుజనులు తమ తమ కులాలను బహటంగా చెప్పుకోవడానికి కూడా ఇష్ట పడకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కుమ్మెరా గ్రామంలో చాకలి కుటుంబం పై రెడ్డి సర్పంచ్ తన అనుచరులు చేసిన పాశవిక దాడిలో రెండు నెలలు పసిపాప చనిపోయిన ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకొని సుమోటో గా కేసు నమోదు చేయాలనీ రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్ర రావు కోరారు.. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్ట్ పోరం రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ కోట్ల చంద్రకాంత్, బీసీ సమాజ్ నాయకులు విజయ్ కుమార్, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ కుమార్, మట్టి మనుషులు సంపాదకులు నర్సింహా రావు, చంద్రశేఖర్, రమేష్ తదితరులు పాల్గొని సంత్ గాడ్గే బాబా కు నివాళ్ళు లు అర్పించారు.

# చిన్నారి చావుకారమైన అగ్రకులస్తులపై చర్యలు తీసుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలం సోమవారం, స్వతంత్ర భారతదేశంలో అగ్రకులాల ప్రజలు దాడులకు పూనుకోవడం సిగ్గుచేటని బొమ్మలరామారం మండలం రజక సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర్ల గ్రామంలో మల్లన్న జాతరలో రజక కుటుంబం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఇలా కులమత బేధాలతో అగ్రకులాలో వారు దాడికి పాల్పడడం నిజంగా సిగ్గుచేటని అన్నారు గుడిలోనికి రానివ్వకుండా దాడి చేయడంపై మండిపడ్డారు.దాడి చేసి రెండేళ్ళ చిన్నారి చావుకి కారణమైన అగ్రకులస్తులపై అలాగే ఆ జాతర నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

# ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-23 నేషనలిస్ట్ వాయిస్**

ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియలు అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ డమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రే డింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్, బ్లాక్ బెల్ట్ హాజరయ్యారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని, ఆత్మరక్షణకు తోడ్పడుతుందన్నారు. గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామిన కూడా పెరుగుతుందని, రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం, శివ,సతీష్, మమత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..






# పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఫిబ్రవరి 27న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి హాజరు కావాలి

పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి -23:**





పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లిలో అటవీ వస్తువులు విక్రయం కోసం ప్రత్యేకంగా మార్ట్ నిర్మాణానికి గ్రామీణ అభివృద్ధి శాఖ తరపున 10 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. నేలకొండపల్లి, ధంసలాపురం, వెంకటగిరి వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రిపోర్టు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ భారతి, సాదా బైనామ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై రెగ్యులర్ రిపోర్ట్ అందించాలని, ప్రతి పి.ఓ.బి. దరఖాస్తు ఎవరి దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉంటుందో మానిటర్ చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ కోర్టు కేసులకు సకాలంలో కౌంటర్ ఫైల్ చేయాలని అన్నారు. వైరా, ఏదులాపురం మున్సిపాలిటీ లలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థలం ఫైనల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూఎల్బీ పరిధిలో పెండింగ్ పనులపై రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధించిన పనుల బిల్లులు త్వరగా తయారు చేసి క్లెయిమ్ చేయాలని అన్నారు.ఫిబ్రవరి 27 న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి సమాచారంతో అందుబాటులో ఉండాలని, స్త్రీ నిధి రుణాల రికవరీపై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమ అరెస్టును ఖండించండి

## - బిజెపి పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 23**

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్ర రావు, బి జె ఎల్ పీ నేత ఏలేటి మహేశ్వ రెడ్డి ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఈ రోజు నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు నున్నా రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంట కలిసిందని . కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాల దాడి చాలా దుర్మార్గం అని అదేవిధంగా బాన్సువాడలో జరిగినటువంటి సంఘటన ఈ రాష్ట్రంలో హిందువులకు భద్రత లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు వత్తాసు పలుకుతూ హిందువులపై దాడిని ప్రేరేపిస్తున్న విధంగా ఉందని, అదేవిధంగా ఆర్మూర్లో జరిగినటువంటి సంఘటన కూడా దీనికి నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం పార్టీ ముస్లింస్ అంటే కాంగ్రెస్ పార్టీ అని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పటం నా పేరు రేవంత్ ఉద్దీన్ అని చెప్పుకోవడం ఈ రాష్ట్రంలో ముస్లింలతోటి హిందువులపై దాడులు చేపించడానికి హిందువులను బలహీనపరచడానికి ప్రేరేపిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి తట్టుకోలేక ఇటువంటి సంఘటనలకు ప్రేరేపిస్తున్నారని దీన్ని భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని కేంద్ర ప్రభుత్వం దీన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుందని భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ కుమార్ లు జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలంగాణలో జరుగుతున్నటువంటి ఈ దుర్మార్గాలను కేంద్ర పార్టీ




దృష్టికి తీసుకు వెళ్తున్నారని రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తల పై ఎటువంటి దాడులు జరిగిన చూస్తూ ఊరుకోదని రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోటి హనుమంతరావు మండల ప్రధాన కార్యదర్శి మల్ల బోయిన గోవిందరావు, కందరబోయిన గోపి, కొండా హర్ష వర్ధన్, జల్లా సురేష్, గురజాల వీరబాబు , రాపల్లి కొండల్, కాలింగ్ వెంకటేశ్వర్లు, స్వామి దాస్, హల్లు కృష్ణారావు మరికొంతమంది భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బూర్గంపాడు: అసంపూర్తి భవనానికి మోక్షమెప్పుడో ?

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23, పినపాక ప్రతినిధి.**

బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ గాంధీనగర్ లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం పదేళ్లుగా అసంపూర్తిగానే ఉంది. సుమారు రూ.10 లక్షల అంచనాతో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో అధ్వాన్నంగా మారింది. గార్లపాటి శంకర్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇవ్వడంతో.. ఎమ్మెల్యే స్పందించి హామీ ఇవ్వడం జరిగింది మిగిలిన పనులకు నిధులు మంజూరు చేసి 3 నెలలు గడుస్తున్నా, పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా స్పందించి పనులు పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా - సిఐటియు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23**

: తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా పిలుపులో భాగంగా సోమవారం రోజు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ పంచాయతీ వర్కర్స్ కు గత రెండు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయి వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్. మల్టీపర్పస్ వ్యవస్థ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంచాయతీ వర్కర్స్ డైరెక్టర్ గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, భీమా సౌకర్యం పది లక్షలు ఇవ్వాలని చనిపోయిన వారి కార్మికుల కుటుంబాల నుంచి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ డిపిఒ రాంబాబు కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాంబాబు ,పుల్లయ్య, రమేష్, నారాయణ, జగ్గయ్య, శ్రీవారి, శ్రీనివాసరావు, ధర్మేందర్, రాములు పాల్గొన్నారు. ధన్యవాదాలు ...పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.



# తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన గ్రామస్థులు

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23, పినపాక ప్రతినిధి. -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

అశ్వాపురం మండలంలోని ఆనందాపురం గ్రామం లోని 30 గిరిజన యస్.టి కోయ కుటుంబాలు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో భూమి తమదంటూ న్యాయం కోసం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.వివరాల్లోకి వెలితే గతంలో ఈ 30 కుటుంబాలు ప్రస్తుత ఆనందపురం గ్రామానికి సమీపాన టేకులగూడెం గ్రామం పేరుతో 4ఎకరాల భూ విస్తీర్ణంలో ఒక సమూహం లా జీవిస్తూ తమ జీవనాన్ని కొనసాగిస్తుండగా 1974 సంవత్సరంలో రోడ్డు మార్గం లేక రవాణా మార్గం లేని కారణంగా ప్రభుత్వం ఆదేశాను సారంగా అక్కడి స్తవరాలను వదిలి ఆనందాపురం గ్రామంలో కలసి జీవిస్తున్న తరుణంలో మా గ్రామంలోని గిరిజనేతరులైన కొందరు గతంలో అధికారంలో ఉండి గిరిజనుల మైన మాకు చెందాల్సిన అట్టి భూమిని ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వం వారికి పట్టా దారులుగా చేసి వారికి పట్టాలు మంజూరు చెయ్యడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమికి సంబంధించి వివరాలు పూర్వం నుండి పరిశీలన చేసి నిజ నిజాల పట్ల విచారణ జరిపి మాకు సంభందించిన అట్టి 4 ఎకరాల భూమిని మాకు చెందేలా చెర్యలు అధికారికంగా తీసుకోవాలని ఈ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, కంగాల వీరాస్వామి, సోడే గోపాల్, ముర్రం శేఖర్, ముర్రం సత్యనారాయణ, సోడే సీత్తయ్య, సోడే సత్యనారాయణ, తంగేళ్ల సత్యం, ముర్రం కిట్టయ్య, ముర్రం శేఖర్, ముర్రం రామకృష్ణ, పొడియం వెంకటేశ్వర్లు, తంగేళ్ల సందీప్, కాక కామయ్య, ముర్రం భద్రమ్మ, ముర్రం సుశీల, కారం కుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన సర్పంచ్ షేక్ సిద్దిక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

**పిబ్రవరి 23**

పువ్వాడ నగర్ గ్రామ పంచాయితీ లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు పై నేడు గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సర్పంచ్ షేక్ సిద్దిక్ అందించ గా స్పందించిన అదనపు కలెక్టర్ రఘునాథపాలెం మండల తహ సీల్దార్ కి వ్రాయడం జరిగింది. గ్రామస్థుల కోరిక అభిష్టం మేరకు ఆ స్థలాన్ని చెరువు కు ఉపయోగిస్తామని..., ఫ్యాక్టరీ స్థలాన్ని మార్చాలని సర్పంచ్ షేక్ సిద్దిక్ కోరారు. ఇదే విషయం పై రేపు జిల్లా కలెక్టర్ ని కలుస్తామానని తెలిపారు


PUVVADA NAGAR GRAM PANCHAYATI

# పోయిన సెల్ ఫోన్ దొరకబట్టి అందజేసిన సీఐ జె హనుమంతు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం కాల్వపల్లి గ్రామానికి చెందినటు పసునూరి సంధ్య 15 రోజుల కిందట ఆత్మకూరు.యం బస్టాండ్ వద్ద ఫోన్ పోగొట్టుకున్నారు.ఈ విషయాన్ని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు ఇవ్వగా సీఐ హనుమంతు ఎంక్వయిరీ చేసి దొరకబట్టి సోమవారం సంధ్య,కు సెల్ ఫోన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు.

# కలర్ స్కై ఆన్లైన్ నిర్వాహకుడు కోరేం రమేష్ ఇక లేరు

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23, పినపాక ప్రతినిధి.**



-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కేంద్రంలో కలర్ స్కై మీసేవ పేరుతో కోరేం రమేష్ అనువ్యక్తి ఆన్లైన్ సేవలు కొనసాగిస్తూ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో అస్వస్థకు గురై ఫిబ్రవరి 23న వరంగల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న బంధువులు మిత్రులు కన్నీరు మున్నిరావుతున్నారు కుటుంబం భాధపడుతుంటే గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి వివరాల్లోకి వెళితే మండలంలోని జగ్గారం గ్రామస్తుడైన కోరేం రమేష్ షాపులో ఆన్లైన్ సేవలు కొనసాగిస్తూ జీవనం కొనసాగిస్తూ పలువురికి నిత్యం మానవత సేవ చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందిన అతి చిన్న వయస్సులో మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా అతి చిన్న వయస్సులో స్వయం ఉపాధి చేస్తూ అందరి మనస్సులు గెలుసుకున్నాడు ఇలా సాగుతున్న తన జీవితంలో ఒకరోజు అనుకోకుండా హై బీపీ కారణంగా షాప్ లోనే తలపట్టుకుని అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు స్థానికంగా ఉన్నటువంటి కొందరు గమనించి చికిత్స కోసం భద్రాచలం కిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు డాక్టర్ వివరాల ప్రకారం స్కానింగ్ రిపోర్ట్ లో అనంతరం హైబీపీ కారణంగా నరాలు చిట్లి ఇంటర్నల్ బ్లీడింగ్ కారణంగా రమేష్ ఆన్ కాన్సెన్స్ లో ఉండిపోయాడని మెరుగైన వైద్యం కోసం వేరే ఆస్పత్రికి సంప్రదించాలని తెలియపరచగా ఖమ్మం ప్రశాంతి ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా ఒక్కరోజు చికిత్స కొనసాగించి వారు కూడా చికిత్స కొనసాగించలేమని నిర్ధారించగా చికిత్స నిమిత్తం వరంగల్ నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగినది చికిత్స కొనసాగిస్తున్నారు ఫిబ్రవరి 23న ఉదయం రమేష్ తుది శ్వాస విడిచిన పరిస్థితిని విన్న గ్రామస్తులు బంధుమిత్రులు భారీగా జగ్గారం గ్రామంలో తరలి వెళ్లి అంత్యక్రియలు చేయు కార్యక్రమంలో పాల్గొన్నారు.


# శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బద్దం శశిధర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ శంకర్ పల్లి; ఫిబ్రవరి 23.**

శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బద్దం శశిధర్ రెడ్డి నియమితులు అయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జారీ చేసిన నియామక పత్రాన్ని సోమవారం నాడు మాజీ మంత్రి,బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. శంకర్ పల్లి మండల వైస్ ఎంపీపీ గా, సొసైటీ చైర్మన్ గా పనిచేసిన శశిధర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ సమయంలో మండల పొలిటికల్ జేఏసి చైర్మన్ గా కూడా పనిచేశారు.ప్రస్తుతం ప్రయివేట్ విద్య సంస్థల చైర్మన్ గా కూడా కొనసాగుతున్నారు.

**పార్టీ పటిష్టత కు పాటు పడతా.... బద్దం శశిధర్ రెడ్డి.**

తనపై నమ్మకం తో ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్బంగా శశిధర్ రెడ్డి తెలిపారు.శంకర్ పల్లి పట్టణ పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి లకు ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా అండగా నిలిచిన మండల, మున్సిపాలిటీ పార్టీ పెద్దలకు, శ్రేణులకు ధన్యవాదములు తెలిపారు.పార్టీ అధిష్టానం ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతలను వమ్ము చేయకుండా కృషి చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. త్వరలో పూర్తి స్థాయి కమిటీ లు, అనుబంధ సంఘాల నియమాకాలు పూర్తి చేస్తామన్నారు.ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు వేయి ఓట్ల తేడా మాత్రమే ఉందని,రానున్న కాలంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తాము అన్నారు. సబితా రెడ్డి సహకారంతో పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తా అన్నారు.నూతన పట్టణ అధ్యక్షులుగా నియమితులు అయిన శశిధర్ రెడ్డిని ఈ సందర్బంగా పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23, పినపాక ప్రతినిధి.**

--అశ్వాపురం మండల పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ (ఆ ఎం ప ఫె ఎ) 2026బి2028 నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల పాస్టర్స్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు క్రైస్తవ సంఘములో ఐక్యతను సామాజిక సేవను అభివృద్ధిని ముందుకు తీసుకెళ్ళేందుకు కొత్త నాయకత్వం ఎంపికయింది, ప్రెసిడెంట్ గా రేవ వై డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ రేవ బి ఇస్సాక్, కార్యదర్శిగా పాస్టర్ ఎన్ కృపాకర్, ఉప కార్యదర్శిగా పాస్టర్ ఎన్ జాన్ పాల్, ట్రెజరర్ గా పాస్టర్ పి వెంకటేశ్వర్లు, రికార్డింగ్ సెక్రటరీగా పాస్టర్ సిహెచ్ తిమోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పాస్టర్ సుధాకర్ పాస్టర్ జె వి జె ముఖర్జీ, సోషల్ మీడియా ఇన్చార్జిగా పాస్టర్ అరవింద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మమ్మల్ని ఎన్నుకున్న కమిటీ సభ్యులందరకు ధన్యవాదములు తెలియజేశారు. అశ్వాపురం క్రైస్తవ సంఘం ఐక్యత, సేవ అలాగే అభివృద్ధి కోసం మేము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల అనేక చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.



# రైతు భరోసా ఏదీ?.. అన్నదాతల ఉసురు పోసుకుంటున్న సర్కార్!

- రుణమాఫీ పేరుతో 'సాంకేతిక' నాటకాలు.. తక్షణమే బకాయిలు చెల్లించాలి.
- ఎరువుల కొరత సృష్టిస్తే సహించేది లేదు.
- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.





**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23:**

ఖమ్మం జిల్లా రైతాంగం అష్టకష్టాలు పడుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా? అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రశ్నించారు. అన్నదాతల కన్నీళ్లు చూస్తూ యంత్రాంగం నిద్రపోతోందా? అని ఆయన మండిపడ్డారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీనారాయణ పిలుపు మేరకు సోమవారం కిసాన్ మోర్చా నాయకులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. "ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇవ్వాల్సిన రైతు భరోసా ఏమైంది? వెంటనే అన్నదాతల ఖాతాల్లో ఆ డబ్బులు ఎందుకు జమ చేయడం లేదు?" అని నిలదీశారు. సర్వర్లు, సాంకేతిక లోపాల పేర్లతో రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బూటకపు సాకులు పక్కనపెట్టి, అర్హులైన రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహ జ్వాలలకు ప్రభుత్వం భస్మం కాకతప్పదని హెచ్చరించారు.యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తుంటే పాలకులకు కనిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ధాన్యం బోనస్ బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని తేల్చి చెప్పారు. రాబోయే యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పండిన పంటలు ఎండిపోకుండా, చివరి దశ వరకు నిరంతరాయంగా సాగునీరు అందించాలని కోరారు. అలాగే, పత్తి కొనుగోలు గడువును పెంచి మద్దతు ధరతో రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ , బీజేపీ నాయకులు మదడపు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు - కాసాల జనార్ధన్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 23**

నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన పట్ల వెంకన్న కు రోజువారి ఉపాధి కోసం గాలి మిషన్ (పంచర్ డబ్బా) కొరకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం వెంకన్నకు సోమవారం అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# త్రివేణిలో "విద్యార్థి టు విజ్ఞాన్", "రూట్స్ టు రోబోట్" ఘనంగా సైన్స్ ఎక్స్పో

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరి 23**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్. ఎనుముల వెంకటేశ్వర్లు మరియూ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం, కృత్రిమ డ్రోన్ నిర్మాణం, త్రీడీ హాలో గ్రామ్స్, స్మార్ట్ వీల్ చైర్, వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో ఇంధన తయారీ, రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్, ఆమ్లక్షారాల గుర్తింపు, ఆహార పదార్థాల కల్తీ నివారణ , రక్త గ్రూపుల నిర్ధారణ, షుగర్ పరీక్ష విధానం,శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్, ఇంకా అనేక రకాలైన జీవనమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో.ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని, మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నదని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు? ఏమిటి? ఎలా? అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# నిర్లక్ష్య పార్కింగ్ కారణంగా యువకుడు మృతి

- రోడ్డుపై అడ్డంగా నిలిపిన వాహనాన్ని ఢీకొని
- సాఫ్ట్వేర్ ఉద్యోగి కొత్త దినకర్ దుర్మరణం

**శంషాబాద్. ఫిబ్రవరి 23.నేషనలిస్ట్ వాయిస్**





శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పై హిమాయత్ సాగర్ నుండి శంషాబాద్ వచ్చే రహదారిలో రోడ్డుపై నిబంధనలకు వ్యతిరేకంగా ఆర్కే గార్డెన్ సమీపంలో నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసిన కాంక్రీట్ మిక్సర్ తో జత చేయబడిన డీసీఎం వాహనాన్ని వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. ఈ నెల 20 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో శంషాబాద్ పట్టణంలోని ఆర్ బి. నగర్ కు చెందిన కొత్త దినకర్ (23) తీవ్రంగా గాయపడ్డాడు. రోడ్డుపై నిర్లక్ష్యంగా నేర్పించిన వాహనాన్ని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన దినకర్ ను 108 వాహనంలో శంషాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతని పరిస్థితి విషమించడంతో నగరంలోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దినకర్ ఆదివారం తృది శ్వాస వదిలారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు . రోడ్డుపై నిబంధనలకు వ్యతిరేకంగా నిర్లక్ష్యంగా వాహనాలను నిలిపిన వారిపై చటపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భారీ వాహనాలు నిబంధనలను పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరిగి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామసభ నిర్వహించిన సర్పంచ్, కొరస అలివేలు

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23,పినపాక ప్రతినిధి.**

-ఈరోజు చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీలో సర్పంచ్ కొరస అలివేలు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ సభలో ప్రజలు పాల్గొని వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.అధికారులు ప్రజలు పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని చెత్త చెదారం రోడ్లమీద వేయకుండా పాలకవర్గానికి సహకరించాలని మురుగునీటిని రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తెలియజేయడం జరిగింది అలాగే పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని వివిధ శాఖల అధికారులు తోడ్పాటు అందించాలని గ్రామ సభలో తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్, పంచాయితీ కార్యదర్శి సవలం శాంతి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎర్రయ్య, పోలీస్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం సాగరిక, వివోఏ సునీత, అంగన్వాడీ టీచర్లు అరుణకుమారి, మంగతాయి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యుగంధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.







# కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నిధులను కేటాయించకపోవడం శోచనీయం

## టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ లో పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నిధుల కేటాయింపులు జరుపకపోవడం శోచనీయమనీ టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందనీ, తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికి కేంద్ర బడ్జెట్లో పసుపు బోర్డుకు నిధుల కేటాయింపుపై ఏమాత్రం స్పష్టత లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి అధికంగా పన్ను చెల్లిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో పూర్తిగా మొండి చెయ్యి చూపిందన్నారు . పసుపు బోర్డు ప్రారంభోత్సవం సందర్భంగా రూ.10 వేల కోట్ల ఎగుమతులకు అవకాశాలు కల్పిస్తామని స్వయంగా కేంద్ర మంత్రి వెల్లడించినప్పటికీ, ఆ దిశగా చర్యలు శూన్యమని, ఈ ఏడాదిలో కేంద్ర బడ్జెట్లో పసుపు బోర్డుకు నిధులను కేటాయించకపోవడం విచారకరమని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కార్మిక శాఖ అధికారికి సమస్యలపై వినతి పత్రం

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23, పినపాక ప్రతినిధి.**

కొత్తగూడెం భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి, ఏఐసిటిసిడబ్ల్యూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కార్మిక శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ నిర్మాణ రంగానికి ప్రభుత్వం విధిస్తున్న సెస్సును ఒక శాతం నుండి రెండు శాతానికి పెంచాలని ఇన్సూరెన్సును ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని సహజ మరణానికి ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని వివాహ కానుక 30 వేల నుండి ఒక లక్షకు పెంచాలని ప్రసూతి సహాయం 30 వేల నుండి ఒక లక్షకు పెంచాలని కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి లో కార్మిక సంఘాల ప్రతినిధులతో పాలకమండలి నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరి కృష్ణారావు పెనుబుద్ధి పున్నారావు అనుముల సాయి తదితరులు పాల్గొన్నారు



# రెండు నెలల పసి గుడ్డును తొక్కిచంపిన నరరూప రాక్షసులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి**

**భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో గత మూడు రోజుల క్రితం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీసీ రజక కుటుంబం స్వామివారి దర్శనార్థం టిక్కెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారని గ్రామ సర్పంచ్ తో పాటు కొంత అగ్రకుల నాయకులు రజకులను కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రైతంగా దాడి చేసి సభ్య సమాజం తలదించుకునేలా రెండు నెలల పసిపాపని చూడకుండా కాలుతో తన్ని చంపినారు ఇంతటి దారుణ హత్య చేసిన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి,అలాగే నిందితులకుసపోర్ట్ చేస్తున్న ఎస్సైనికూడా ఎమ్మటేసస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# నయనానందకరంగా నల్లనయ్య బ్రహ్మోత్సవాలు

**గంపలగూడెం', నేషనలిస్ట్ వాయిస్**



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన, ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం నందు28-2-2026 తేదీ నుండి 5-3-2026 తేదీ వరకు జరుగు శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు చూడ ముచ్చటగా, నల్లనయ్య కళ్యాణ మహోత్సవం నయనానంద కరంగా జరుగునని , భక్తులందరూ కనులారా స్వామివారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు.28-2-2026 తేదీన శనివారం అంకురార్పణ( స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట), ఆదివారం శేష వాహన మహోత్సవం, శ్రీ స్వామి వారు శేష వాహన రూ డులై తిరువీధుల వేంచేయును. సోమవారం నాడు స్వామివారి కళ్యాణ మహోత్సవం, మంగళవారం నాడు చంద్రగ్రహణం, ఆలయము మూసి వేయబడును, గ్రహణానంతరము ఆలయ సంప్రోక్షణ( శుద్ధి) చేసి తిరువబడును. బుధవారం నాడు రథోత్సవము, వసంతోత్సవ చక్రస్నానం, పల్లకి ఉత్సవం,తే ప్పోత్సవం, గురువారం నాడు పవళింపు సేవ జరుపబడును. భక్తజనులందరూ స్వామివారి బ్రహ్మోత్సవాలను దర్శించి త రించవలెనని అన్నారు

# సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర కార్యదర్శి గా ఊరడీ ఆనంద్ యాదవ్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



సామాజిక న్యాయవేదిక రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ నివాసి ఉరడి ఆనంద్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.కరీం నగర్ జిల్లా లో సామాజిక న్యాయ వేదిక బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని, తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వనికి ధన్య వాదాలు తెలియ జేస్తున్నట్లు ఊరడి ఆనంద్ చెప్పారు.

# డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 23**

అభివృద్ధి ప్రధాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కృషితో డివిజన్ అభివృద్ధివే లక్ష్యంగా డివిజన్ పరిధిలోని, గోపాలపురంలో డ్రైనేజీ నిర్మాణానికి కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ శంకుస్థాపన చేశారు. డివిజన్ అభివృద్ధి కొరకు దఫాలు వారీగా నిధులు కేటాయిస్తున్న మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భూక్యా వెంకన్న, రంజాన్,చంద్రమౌళి,శివాజి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్య పరిరక్షణే లయన్స్ క్లబ్ లక్ష్యం

## కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

కోరుట్ల, ఫిబ్రవరి 23: ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పని చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యర్యంలో కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 27 గురికి మోతె బిందు (ఙఖ్థీఖ్వ్) సమస్య తో బాధపడుతున్నవారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో తరలించారు. ప్రతీ ఒక్కరికి సుమారు రూ.20వేల విలువ చేసే ×ూా (×త్థీఖశీఎబశ్రీఖతీ ూవఅం) సర్జరీలకు కోరుట్ల లయన్స్ క్లబ్ తరపున ఉచితంగా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శస్త్ర చికిత్స చేసిన అనంతరం వీరిని జనవరి 8 న ఉదయం తిరిగి వెంకటాపూర్ గ్రామానికి భద్రతగా చేర్చుతామన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్, ((ూఎణ+) లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్ , అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, నరేందర్, పడాల నారాయణ గౌడ్, కొత్త విద్యా సాగర్, బెజ్జంకి శ్రీనివాస్ రావు, గోనె అనిల్, గ్రామ సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, అవసరమైన వైద్య సేవలను అందించడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నిరంతరంగా కృషి చేస్తోందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కొమ్ముల జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.



# సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట క్రీడా పోటీలు మార్చి 1 నుండి 7 వరకు

## జరగబోయే క్రీడా పోటీలు యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట క్రీడా పోటీలు మార్చి 1 నుండి 7 వరకు జరుగుతాయని, ప్రధానంగా పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్చి ఒకటి నుండి 3 వరకు , గెలుపొందిన జట్లకు 5,6,7 తేదీల్లో కరీంనగర్ హెడ్ క్వార్టర్ లో ఈ క్రీడా పోటీలు కొనసాగుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలోసంసద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహణ ఏర్పాట్ల కోసం బీజేపీ ముఖ్య నేతలు, ఇన్చార్జిలతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్ గా మార్చాలని విజన్ పెట్టుకున్నారని, ఆ దిశలోనే ప్రతి ఏటా ఖేల్ మహోత్సవ పేరిట క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ వల్ల ముఖ్యంగా ఎంతోమంది క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. జరగబోయే క్రీడా పోటీలను పురుషులు, మహిళలకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, హాకీ, అట్లాటిక్స్లో 100, 400 మీటర్ల పరుగు పందెం, హై, లాంగ్ జంప్, షాట్ పుట్, జావలన్, డిస్క్ త్రో లాంటి ముఖ్యమైన క్రీడా పోటీలను నిర్వహిస్తున్నందున , ఆయా క్రీడా పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులందరూ పాల్గొని ఖేల్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆయా క్రీడా పోటీల్లో పాల్గొనడానికి ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఈనెల 25 నుండి 27 వరకు అసెంబ్లీ వారిగా తమ పేర్లను




నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ నుకొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి , కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ , కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ లతో పాటు అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, నాయకులు, ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్‌గా మాధవి ఎన్నిక

## అభినందించిన ఆరోగ్య మంత్రి దామోదర్ రాజ్

**పాటన్ చెరు / నేషనలిస్ట్ వాయిస్**

ఇస్నాపూర్, ఫిబ్రవరి 23: ఇస్నాపూర్ మున్సిపాలిటీ వైస్‌ఛైర్మన్‌గా ఎన్నికైన శ్రీమతి పట్లోల్ల మాధవి నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజ్ నర్సింహా గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో ఆరోగ్యం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘు శంకర్, రాము, వెంకటేష్, రవీందర్ రెడ్డి, అజ్జు భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ తొలగింపు ప్రయత్నాలకు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం

**రామచంద్రపురం / నేషనలిస్ట్ వాయిస్**

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు రామచంద్రపురం డివిజన్ చౌరస్తారోడ్డు విస్తరణ పేరుతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మీడియా సమావేశంలో ప్రభుత్వ వైఖరిని గ్రామస్తులు ఎండగట్టారు.బీరంగూడ నుంచి రామచంద్రాపురం వచ్చే దారిలో నెహ్రూ, గాంధీ విగ్రహాలను కదలకుండా అంబేద్కర్ విగ్రహాన్నే తొలగించడాన్ని గ్రామస్తులు ఖండించారు. 'విగ్రహాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదు. కొంచెం వెనక్కి జరిపితే చాలు' అని సూచించారు.మంత్రి వివేక్ సానుకూలంగా స్పందించినా, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి విగ్రహాన్ని ఇక్రిశాట్ పక్కన రైల్వే స్థలానికి తరలించాలని ప్రతిపాదించడాన్ని గ్రామస్తులు హేయమైన చర్యగా గుర్తించారు. 'గ్రామస్తుల అంగీకారంతోనే తరలిస్తామని ఎమ్మెల్యే చెప్పిన మాటలను పాత రామచంద్రాపురం, కాశిరెడ్డిపల్లి, మందుమూల వాసులు ఖండించారు.రాజ్యాంగ నిర్మాతకు అవమానం జరిగితే ఊరుకునే ప్రసక్తి లేదని, విగ్రహాన్ని అక్కడే పునఃప్రతిష్ఠించకపోతే నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.సమావేశంలో సుంకు వినయ్ కుమార్, రాజయ్య, కావలి సంజీవ్, మాజీ ఎంపీటీసీ బాల నరసింహ మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# రుద్రారం జీపీర్ వెంచర్‌లో భూ మోసం కలకలం ప్లాట్ ఓనర్లు ఆందోళన

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా రుద్రారం పరిధిలో జీపీర్ వెంచర్‌లో అక్రమ పట్టేదార్ పాస్‌బుక్‌లు, డబుల్ రిజిస్ట్రేషన్‌ల మధ్య భూ మోసం ఆరోపణలు తీవ్ర స్థాయికి చేరాయి. ప్లాట్ కొనుగోలు చేసిన వందలాది మంది బాధితులు తమ పెట్టుబడులు మునిగిపోయాయని ఆరోపిస్తూ అధికారులను కలిసినా న్యాయం దొరకడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ పాస్‌బుక్‌లు, డబుల్ సేల్స్.. మోస గుండెల్లో బాధితుల డబ్బులు జీపీర్ వెంచర్‌లో ప్లాటింగ్ చేసిన భూములకు అక్రమంగా పట్టేదార్ పాస్‌బుక్‌లు జారీ అయినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అదే సర్వే నంబర్ భూమిని మళ్లీ-మళ్లీ రిజిస్టర్ చేసి విక్రయించడం జరిగింది. ఫలితంగా, ఒకే ప్లాట్‌కు రెండు, మూడు కొనుగోలుదారులు ఏర్పడ్డారు. ఈ మోసపూరిత లావాదేవీల వల్ల లక్షలాది రూపాయల పెట్టుబడులు పోగొట్టుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే బాధితులు జిల్లా కలెక్టర్, ఆర్డీవో సంగారెడ్డి, పటాన్‌చెరు ఎం ఆర్ ఓ లకు ప్రాతినిధ్యాలు సమర్పించారు. కౌన్సిలర్ సమక్షంలో కీలక సమావేశండ బాధితుల ఆవేదన ఈనాటి కీలక సమావేశంలో ప్లాట్ ఓనర్లు తమ బాధలను కౌన్సిలర్ లక్ష్మి నరసింహారెడ్డి సమక్షంలో వెల్లడించారు. "మేము చట్టబద్ధంగా ప్లాట్‌లు కొన్నాం. కానీ వెంచర్ నిర్వాహకులు అక్రమ డాక్యుమెంట్లతో మరోసరికి విక్రయించారు. రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేశారు" అని బాధితులు అన్నారు. సమావేశంలో జిల్లా కోర్టు ఆదేశాల మేరకు సంబంధిత సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల్లో బ్లాక్ చేసినట్లు తెలిపారు. అయినా, మోసగాళ్లపై చర్యలు తీసుకోవడం లేదని ఆక్షేపణలు ఉన్నాయి. విచారణ లేకపోతేడ పెద్ద కలకలం రావచ్చు ఈ సంఘటన సంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ మోసాలకు ఒక ఉదాహరణగా మారింది. రుద్రారం వంటి పరిపాలిత ప్రాంతాల్లో భూ అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో అలాంటి మోసాలు పెరుగుతున్నాయి. బాధితులు "సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మాస్ ర్యాలీలు, ఆందోళనలు చేస్తాం" అని హెచ్చరించారు. అధికారులు త్వరగా చర్యలు తీసుకోకపోతే రాజకీయంగా కూడా ఇది విస్తరించవచ్చు. స్థానిక ప్రభావం: రుద్రారం ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌కు నీరసం ఈ ఘటన వల్ల ప్రాంతంలోని ఇతర వెంచర్‌లపై కూడా అనమనం పెరిగింది. పెట్టుబద్దారులు డాక్యుమెంట్లు రెండుసార్లు తనిఖీ చేయాలని సలహా. రెవెన్యూ శాఖ అధికారులు ఇప్పటికే కొన్ని ఫైళ్లను పరిశీలిస్తున్నారని సమాచారం.



# పసిపాపను చంపిన వారిపై మర్డర్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్

**చిట్యాల ఫిబ్రవరి 23 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో చాకలి కులస్తులపై అగ్రకుల అహంకారపు రెడ్ల కులస్తులు చేసిన దాడిలో 2 నెలల పసిపాపను తన్ని చంపిన రెడ్ల కులస్తులపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేశారు చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ.. నాగూర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో సంఘటన జరిగి 5 రోజులు కావస్తున్న ఇంతవరకు నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. సంబంధించిన అధికారులు మర్డర్ కేసు ఎఫ్ ఆర్ ఐ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. ఇంతవరకు దళితులపై మహిళలపై జరిగిన సంఘటనలు కాక ప్రస్తుతము బిసి కులస్తులపై కూడా జరగడం సిగ్గుచేటు అన్నారు చాకలి కులస్తులతోపాటు దళిత మహిళపై చేసిన దాడిలో రెండు నెలల పసిపాపను అహంకారంతో తన్ని చంపారని పసిపాప మౌనిక కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు . లేనియెడల భారీ ఎత్తున దశల వారీగా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వమే చూడాలన్నారు.. రోజురోజుకీ దేశ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోతే సంఘాలు ఇతరులు ప్రజలు అందరూ ఏకమై రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు పాముకుంట్ల చందర్ పాల్గొన్నారు



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656